నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం.. రంగంలోకి దిగిన 50 ఫైర్ ఇంజన్లు

దేశరాజధాని ఢిల్లీ లో భారీ అగ్నిప్రమాదంసంభవించింది. ఉత్తర ఢిల్లీలోని అలీపూర్ ప్రాంతంలో గల కార్నివాల్ బాంక్వెట్ హాల్ లో శుక్రవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో బాంక్వెట్ హాల్ మొత్తం అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్రిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు.కనీసం 50 ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ, ప్రాణాపాయం సంభవించలేదు. బాంక్వెట్ హాల్ మాత్రం పూర్తిగా కాలి బూడిదైపోయింది. ఈ బాంక్వెట్ హాల్ అలీపూర్ లోని నరేలా రోడ్‌కి సమీపంలో ఉంటుంది. అలీపూర్ ప్రాంతంలో శుభకార్యాలకు ఈ హాల్ ప్రసిద్ధ గాంచింది.

చురక

దైవాంశ సంభూతులు
దేశానికి ఇపుడెందుకు
ప్రజాస్వామ్య యుగంలో
పరిపాలన చేసేందుకు.

మతరాజ్యం మతలబేదో
మనసులల్లో దాగున్నది
మున్ముందు రాజ్యాంగం
ముప్పు ఏదో మూగున్నది

-వేల్పుల నారాయణ



హైదరాబాద్ శనివారం 25-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:229 పేజీలు:6 వెల: రూ.1/-

కొండచరియలు విరిగిపడి వంద మంది మృతి

న్యూ గినియా మే 24 (ఎస్ ప్రెస్ న్యూస్);;: కొండచరియలు విరిగిపడడంతో వంద మంది మృతి చెందిన సంఘటన పవువా న్యూ గినియా దేశం ఎన్గా ప్రావిన్స్‌లో జరిగింది. కావోకలం గ్రామంలో కొండచరియలు విరిగిపడడడంతో 100 మందికి పైగా గ్రామస్థులు దుర్మరణం చెందారు. సంఘటన పవువా న్యూ గినియా రాజధాని పోర్ట్ మోర్స్‌కు వాయువ్య దిశకు 600 కిలో మీటర్ల దూరంలో జరిగింది. భారీగా కొండ చరియలు విరిగిపడడంతో వందల ఇండ్లు కూలిపోయాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. రెస్క్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఆ గ్రామంలో బంగారు గనులు ఉన్నాయి. అధికారికంగా ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు.

కవిత బెయిల్ పిటిషన్పై దిల్లీ హైకోర్టు వాదనలను సోమవారానికి వాయిదా

న్యూ దిల్లీ దిల్లీ మద్యం కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్పై దిల్లీ హైకోర్టు వాదనలను సోమవారానికి వాయిదా వేసింది. దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కవిత న్యాయవాది కోర్టుకు వివరించారు. అప్పుడు దిల్లీ హైకోర్టు కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా కౌంటర్ కాపీ ఇవ్వాలని దర్యాప్తు సంస్థకు ఆదేశించింది. ఆదివారం సాయంత్రంలోపు కౌంటర్ కాపీ ఇవ్వాలని తెలిపింది. సోమవారం రెండు కేసుల్లో కవిత వాదనలు పూర్తి చేయాలని కోర్టు సూచించింది. మంగళవారం ఈడీ, సీబీఐ వాదనలు వింటామని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

మేడిగడ్డ బ్యారేజీ నివేదికలోని కీలక అంశాలపై ప్రభుత్వం తర్జన భర్జన

-అధికారుల నాన్చుడు ధోరణి పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోలేపోతోన్న ప్రభుత్వం

-త్వరలో మే డిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : నీటిపారుదలరంగంపై స మీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులతీరుపై ఆ గ్రహం వ్యక్తం చేశారు.మేడిగడ్డ బ్యారేజీ విషయంలో అధికారుల నాన్చుడు ధోరణి పట్ల ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేపోతోంది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మే డిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మరోమారు ఇదే అంశంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది ఈ పథకాన్ని రైతులకు ప్రయోజనకరంగా మార్చాలని ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తూవస్తోంది. ప్రధానంగా గోదావరి నదిపై నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి చెం దిన పిల్లర్లు కుంగిపోవటంతో ఈ బ్యారేజీని ఏవిధంగా పునరుద్ధరించాలన్నదానిపై నీటిపారుదల రంగం నిపుణులతో మేధోమధనం చేయిస్తోంది. ఇప్పటికే డ్యామ్‌సేఫ్టీ కమిటీ ని పుణుల బృందం మేడిగ్గతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజిలను అధ్యయనం చేసింది.మధ్యంతర నివేదికను కూడ ప్రభుత్వానికి అందజేసింది. అయితే ఈ నివేదికలో కీలక అంశాలపైనే ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. మేడిగడ్డ బ్యారేజీ గేట్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవాటిని ఏ ర్పాటు చేసినప్పటికీ బ్యారేజీ భద్రతపై భరోసా లేదని నిపుణుల కమిటీ తెల్చిచెప్పింది. ఇదే అంశంపైన ప్రభుత్వం కూ డా ఏ విధంగా ముందుకు వెళ్లాలో తేల్చుకోలేపోతోంది. గత వారం రోజులుగా మేడిగడ్డ బ్యారేజికి సంబంధించి కుంగిపోయన గేట్లను తొలగించే పనులు జరుగుతున్నాయి. బ్యారేజికి ఇరువైపుల వరదకు కొట్టుకు పోయిన సిమెంట్ దిమ్మెలు ఇతర వాటిని తొలగిస్తున్నారు. మరో వైపు ఏళ్లతరబడి కీలకస్థానాల్లో పాతుకుపోయిన కొందరు అధికారులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలు , లోపాలు బయటకు రాకుండా తొక్కిపెడుతున్నారన్న అభిప్రాయాలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజిని నిర్మించిన కాంటాక్టు సంస్థ కూడా మాటామర్చేసింది.బ్యారేజి నిర్మాణంతోపాటు నిర్వహణలో కూడా అగ్రిమెంట్ పూర్తయ్యేంతవరకూ తమదే బాధ్యత అని తొలుత ఎల్‌అండ్‌టి ప్రకటించింది. ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారటంతో అగ్రిమెంట్‌లోని ఒప్పందాలు నీటిపైరాతలుగా మారాయన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పరిస్థితుల్లో నిర్మాణ కంపెనీపైన ఏవిధమైన చర్యలు తీసుకోవాలన్నదానిపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం నాటి సమావేశంలో అధికారులతో చర్చించినట్టు తెలిసింది. అంతే కాకుండా కొందరు అధికారులపై ఏవిధమైన చర్యలు తీసుకోవాలన్నది కూడా చర్చకు వచ్చింది. అధికారులతో జరిగిన సమావేశంలో ఉన్నత స్థాయిలో పనిచేసి ఆ స్థానాలనుంచి ఇటీవలే వైదొలగిన ఇద్దరు విశ్రాంత అధికారులపైన కూడా మంత్రి చర్చించినట్టు సమాచారం . త్వరలోనే మేడిగడ్డ అశంపై ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించనుంది. వర్షాకాలం వచ్చేలోపే మేడిగడ్డ బ్యారేజి పునరుద్ధరణ అంశం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.

ఉనికి కోసమే బీఆర్ఎస్ శవరాజకీయాలు.. మంత్రి జూపల్లి

హైదరాబాద్, మే 24 :ఉనికి కోసమే బీఆర్ఎస్ శవరాజకీయాలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ? తాను, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌పై ఎప్పుడైతే తిరుగుబాటు చేశామో? అప్పుడు ఆ పార్టీపై కోలుకోలేని దెబ్బపడిందని? ఆ కోపంతో తనపై బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా వాడుకోవడానికి తనపై అనత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మృతుడికి అనేక వివాదాల్లో ప్రమేయం ఉందన్నారు.

ఈ హత్యపై పూర్తి వివరాలు తెలియకుండా తప్పుడు ఆరోపణలు సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డి కుటుంబంలో భూతగాదాలు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. ఈ విషయం మండలంలో అందరికీ తెలుసునని చెప్పారు. కారణం ఏదైనా కావొచ్చు ఈ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలని దోషులకు శిక్ష పడాలన్నారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ కార్యకర్తలు చనిపోయి నప్పుడు తాము ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. హత్యలకు, రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడటం సరికాదన్నారు.

శ్రీధర్ రెడ్డికి ఆయన కుటుంబంతోనే తగాదాలు ఉన్నాయని జూపల్లి పేర్కొన్నారు. కానీ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ హత్యలో ఎవరి ప్రమేయం ఉందో పోలీసులు తేలుస్తారన్నారు. కానీ తనపై అసత్య ప్రచారం సరికాదన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే గ్రామానికి వచ్చి ప్రజలను అడిగి నిజం తెలుసుకోవాలని సూచించారు. ఈ హత్య కేసులో సీబీఐ విచారణకు జ్యుడీషియల్ విచారణకు కూడా సిద్ధమన్నారు. హత్య విషయంలో తనపై నిందలు వేస్తోన్న కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఈసీ అనుమతి

హైదరాబాద్, మే 24 : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ వేడుకలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో అవతరణ వేడుకలను నిర్వహించనున్నారు. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్ పార్కులో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. అవతరణ వేడుకలకు ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జూన్ 2న నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖలను ఆదేశించారు.

సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించే టప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విచక్షణతో ఓటు.. ఓటర్లను అభ్యర్థించిన కేటీఆర్

-420 మోసగాడు రేవంత్ రెడ్డి
-హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్
-అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు
-మోసపోతే మళ్ళీ గోసపడుతాం
-మోసగాళ్లకు మోసగాడు తీన్మార్ మల్లన్న
-ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించాలి
-సన్నాహక సమావేశంలో కేటీఆర్

యాదాద్రి, మే 24 : మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, నకిరేకల్, దేవరకొండ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని, 9న్నర ఏళ్ళు అధికారం కేసీఆర్ కు కట్టబెట్టగా, అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని చెప్పారు. 6 గ్యారంటీలు మరచి పోయిందని, 420 హామీలను తుంగలో తొక్కిందని చెప్పారు. ఆరు నెలల ముందు జరిగిన ఎన్నికల్లో చేసిన అభివృద్ధి చెప్పుకోలేక ఓడిపోయాం. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చినాం, వేతనాలు పెంచినాం, కొన్ని వర్గాల ప్రజలకు దూరం అయ్యినాం. కేవలం 1.84 శాతం ఓట్ల తోనే ఓటమి పాలయ్యామని గుర్తు చేశారు. కేసీఆర్ పాలన ఎలా ఉండే, నేడు రేవంత్ పాలన ఎలా ఉందొ గుర్తు చేసుకోవాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశారని, ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిందని విమర్శించారు.

అప్పుడేమో అన్ని వడ్లకు.. ఇప్పుడేమో సన్నాలకు..

ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుందు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్ధాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిఎ డ్డారు. ఆరు గ్యారంటీలతో అభూత కల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్ధాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు.

కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్ ..

దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్ధాలు అడుతున్నాడు. 30వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్ధాలు అడుతున్నాడని విమర్శించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్ధాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46ని రద్దు చేసేందుకు తమ ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, గాధరి కిషోర్, బడుగుల లింగయ్య యాదవ్, ఎలిమినేటి సందీప్ రెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సినిమా ఫోటో అటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి జన్మదిన పురస్కరించుకొని పలువురు హైదరాబాద్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు అడ్వకేట్ నయీం,రాజేష్ నందీప్ లు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదికాలాలపు ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని,తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

గాంధీభవన్లో ఘనంగా ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు గాంధీభవన్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిసిసి ఎన్ఆర్ఐ సెల్ అడ్వైజర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ అమరేందర్ రెడ్డి మహేష్ గౌడ్ కు పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశ విదేశాల్లో ఉన్న తెలంగాణకు చెందిన ఎన్నారై లకు ఈ ఎన్నికల ఆవశ్యకతను వివరించడమే కాకుండా వారిని పిలిపించి వారితో ఓటు వేయించినట్లు ఆయన తెలిపారు.దేశం లో రానున్నది ఇందిరమ్మ పాలనని, 2024 లో దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కాగలడన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. దేశ విదేశాల్లో ఉన్న ఎన్నారైల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానన్నారు.

ఉత్తరాదిన భానుడి ప్రతాపం.. వడదెబ్బ కారణంగా 12 మంది మృతి

హైదరాబాద్, మే 24 :దేశవ్యాప్తంగా భనుడు ప్రతాపం చూపిస్తున్నాడు . చాలా రాష్ట్రాల్లో ఎండ తీవ్రత విపరీతంగా ఉంటోంది. సాధారణం కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉక్కపోతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో సూర్యుడు భగభగ మండుతున్నాడు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కనీసం 16 ప్రాంతాల్లో గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగానే నమోదయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో తీవ్రమైన వడగాలులు వీచాయి. ఈ వడదెబ్బకు ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు.

ఇక ఎడారి రాష్ట్రం రాజస్థాన్ లో గురువారం గరిష్ఠంగా 48.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో తీవ్రమైన వడగాల్పులకు రాష్ట్రంలో వారం రోజుల వ్యవధిలో వడదెబ్బ తగిలి ఏకంగా 12 మంది మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. జలోర్‌లో నలుగురు, బార్మర్‌లో ఇద్దరు మరణించారు. అల్వార్, భిల్వారా, బలోత్రా, జైసల్మేర్‌లలో తీవ్రమైన వేడిగాలులు ప్రజల ప్రాణాలను బలితీసుకున్నాయి. రాష్ట్రంలో వడదెబ్బకు చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఇటీవలే అనుమానాస్పదంగా మృతి చెందిన కొందరిలో వడదెబ్బ లక్షణాలు కనిపించాయన్నారు. రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలో హీట్‌వేవ్స్ కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.రాజస్థాన్‌తోపాటు దేశంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదు రోజుల పాటు హీట్‌వేవ్స్ కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూలోని కొన్ని ఏరియాల్లో హీట్‌వేవ్స్ కొనసాగనున్నట్లు ఐఎండీ పేర్కొంది.ఉత్తర భారతదేశం వడగాలులకు అల్లాడిపోతుండగా.. దక్షిణాదిలోని కేరళ, తమిళనాడు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. కేరళలో గురువారం భారీ వర్షం పడింది. తిరువనంతపురం, కొచ్చి, త్రిస్సూర్, కోజికోడ్ సహా పలు ప్రధాన నగరాలు జలమయమయ్యాయి.

నేటి కందం- నేటికీ అందం

అహరహ ముత్సాహము నిడి
తహతహ లాడించు రీతి తనరి-కలలలో
విహరింపజేయు మదిరకు
మహితోన్నతముగ జరుపుము మదిర దినంబున్

(మే 25 ప్రపంచ మదిర దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

థైరాయిడ్ రుగ్మతకు అవగాహనే ఔషధం !

(25 మే 'ప్రపంచ థైరాయిడ్ దినం' సందర్భంగా)

25 మే 1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించుట జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచ థైరాయిడ్ దినం-2024 నినాదంగా "అవగాహన, నిర్ధారణ, శ్రేయస్సుకు థైరాయిడ్ ఆరోగ్య పోషణ" అనబడే అంశాన్ని తీసుకున్నారు.

థైరాయిడ్ ప్రాధాన్యం:

సీతాకోక చిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ వినాళ గ్రంథి మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంథిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్' అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే టి4 (థైరాక్సిన్), టి3 (ట్రైఅయొడోథైరోనిన్), పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర/జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యుటరీ గ్లాండ్ స్రవించే 'థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, టియస్‌హెచ్ కారణంగా థైరాయిడ్ క్రియాశీలత ఆధారపడి ఉంటుంది.

థైరాయిడ్ రుగ్మతలు:

థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జిమెఎట్), థైరాయిడ్ నోడ్యూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటోఇమ్యున్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి. థైరాయిడ్ గ్రంథి అతి చురుకుగా పని చేసినపుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చేమట పట్టడం, ఆందోళనలు, రుతుస్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంథి చురుకుదనం అతిగా తగ్గితే 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం, అతిగా రుతుస్రావం లాంటి వ్యాధి లక్షణాలు కలుగుతాయి.

ఇండియాలో థైరాయిడ్ రుగ్మతలు:

భారత దేశ జనాభాలో 42 మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉ ఒడటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టియస్‌హెచ్ ఉందని అంచనా. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4, టియస్‌హెచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సర్‌ను నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియోఆక్టివ్ అయోడిన్, రేడియేషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హూమన్ టియస్‌హెచ్ విధానాలను వాడతారు.

థైరాయిడ్ రుగ్మత నివారణ మార్గాలు:

థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్సియమ్, అయోడిన్, మెగ్నీసియం, సిలినియం, ఐరన్, విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవనశైలిని మార్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయొడైజ్డ్ ఉప్పు లాంటివి థైరాయిడ్ గ్రంథికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. పొగ/ఆల్కహాల్ త్రాగడం మానుకోవడం, పోషకాహారం తోసుకోవడం, ఒత్తిడిని జయించడం, నిద్రకు తగిన సమయాన్నివ్వడం, ఉదయ భానుడి కిరణాలు సోకేలా చూసుకోవడం, క్రమశిక్షణతో కూడిన దినచర్యను పాటించడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం లాంటి జాగ్రత్తలతో థైరాయిడ్ రుగ్మతలకు దూరంగా జీవించవచ్చు.

సులభంగా నివారించగల థైరాయిడ్ రుగ్మతల పట్ల లోతైన అవగాహన కలిగి, తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ, ఆరోగ్యకర థైరాయిడ్ వినాళ గ్రంథిని నిర్మించుకుందాం, ఆరోగ్యకర భారతాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

హిట్లర్ క్యాబినెట్‌లో గోబెల్..మోడీ కాబినెట్‌లో కిషనరెడ్డి..

- మోడీ చెప్పే అబద్ధాలను కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారు

- టిపీసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శ

హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హిట్లర్ క్యాబినెట్ లో గోబెల్ ఉన్నట్లే మోడీ కాబినెట్ లో కిషనరెడ్డి వ్యవహరిస్తున్నాడని టిపీసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శించారు. శుక్రవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ మోడీ చెప్పే అబద్ధాలను కిషన్ రెడ్డి మాట్లాడుతు సోది చెప్పే పాత్రను పోషిస్తున్నాడని ఏద్దేవ చేసారు. ఆగస్టు 15 లోపే రైతు రుణమాఫీ 2 లక్షలు చేస్తానని సీఎం రేవంత్ చెప్పరు. అందుకు కట్టుబడి లో ఉన్నామని స్పష్టం చేసారు. రైతు రుణమాఫీ 2 లక్షలు చేస్తారని రైతులకు నమ్మకం ఉంది.. బిజెపి నాయకులకు కూడా ఉంది. అందుకే రుణ మాఫీ చెయ్యరు అని అబద్ధాలను ప్రకాచారం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీ లు అమలు అవుతున్న నంగతి బిజెపి కి తెలియదా..? ఎన్నికల కోడ్ ఉన్న విషయం ప్రజలకు తెలుసు. బిజెపి నాయకులు సోది చెప్పుతున్నారని దుయ్యబట్టారు. కిషన్ రెడ్డి స్థాయి సోది చెప్పే స్థాయి కి వెళ్లారు. తెలంగాణా లో రాజకీయ పు:నరేకీకరణ జరుగుతుంది ఢిల్లీలో లో కాంగ్రెస్ అప్ కలిసి ప్రభుతం ఏర్పడబోతుందని రవి జోశ్యం చెప్పారు. ఇంకోసారి రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే బిజెపి కార్యాలయాన్ని ముట్టడిస్త మని హెచ్చరించారు. తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియా గాంధీ కి సన్మానం చేస్తాం. సోనియా గాంధీ రాకను అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారు. కిషన్ రెడ్డి జాగర్త దేశం వ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతుంది. భారత దేశం లోరాహూల్ గాంధీ ప్రధాని చెయ్యాలని ప్రజలు డిసైడ్ అయ్యారు కెసిఆర్ కు 2023 డిసెంబర్ లో ప్రజలు సన్మానం చేశారు. మళ్లీ ఆయనకు సన్మానం చెయ్యడమా? అని అన్నారు. ఈ సమావేశం లో మహిళా నాయకురాలు ఇందిరా శోబన్ తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ ఎంపీ అజీం అనార్ కేసులో వెలుగులోకి షాకింగ్ వివరాలు

కోల్ కతా మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఇండియాలో ఇటీవల హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీం అనార్ కేసులో షాకింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే పశ్చిమ బెంగాల్ సిఐడి పోలీసులు ముగ్గురు నిందితుల ను పట్టుకుంది. వారిలో ఒకడు హత్య ఎలా చేసింది పోలీసులకు తెలిపాడు. బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరుజ్జామన్ ఆదేశాలతోనే తనతో పాటు మరి నలుగురు బంగ్లా జాతీయులు ఈ హత్యలో పాల్గొన్నట్లు తెలిపాడు. ఎంపీని గొంతు నులిమి చంపామని అతడు పేర్కొన్నాడు. మృతదేహాన్ని గుర్తుపట్టకుండా ఉ ఒడేందుకు చర్మం ఒలిచామని, ముక్కముక్కలు చేసినట్టు చెప్పాడు. ఆ ముక్కలను ప్లాస్టిక్ కవర్లలో పెట్టి నలువైపులా పడేసినట్లు వివరించాడు. ఇదిలావుండగా ఆ బంగ్లాదేశ్ ఎంపీని హనీ ట్రాప్ చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. టౌన్ హాల్ ప్రాంతంలోని అపార్ట్మెంట్లోకి ఇద్దరు పురుషులు, ఓ మహిళ వెళ్లిన సిసిటీవి దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. బంగ్లాదేశ్ ఎంపీ హత్య ఎందుకు జరిగిందన్నది ఇంకా తేలాల్సి ఉంది. పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో

దూరదర్శన్ మరో మైలురాయిని సాధించబోతోంది

న్యూఢిల్లీ, మే 23 :దూరదర్శన్ మరో మైలురాయిని సాధించబో తోంది, 9 సంవత్సరాల అపారమైన విజయాల తర్వాత, DD కిసాన్ 26 మే 2024న భారతదేశంలోని రైతుల మధ్య కొత్త రూపం మరియు కొత్త శైలితో వస్తోంది, ఇక్కడ ఛానెల్ యొక్క ప్రదర్శన సరికొత్తగా ఉండబోతోంది. అవతార్

ఈ 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' యుగంలో, దూరదర్శన్ కిసాన్ దేశంలోని మొట్టమొదటి ప్రభుత్వ టీవీ ఛానెల్‌గా అవతరిస్తుంది, ఇక్కడ అందరి దృష్టి ఎఐ యాంకర్‌పైనే ఉ ఒటుంది. దూరదర్శన్ కిసాన్ ఇద్దరు AI యాంకర్లను (AI Krish మరియు AI Bhoomi) ప్రారంభించబోతోంది. ఈ వార్తా యాంకర్లు ఒక కంప్యూటర్, ఇవి ఖచ్చితంగా మానవుడిలా ఉ ఒటాయి, లేదా, ఇవి మానవుడిలా పని చేయగలవు. వారు 24 గంటల 365 రోజులు ఆగకుండా లేదా అలసిపో కుండా వార్తలను చదవగలరు.

కాశ్మీర్ నుండి తమిళనాడు వరకు మరియు గుజరాత్ నుండి అరుణాచల్ వరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని రైతు వీక్షకులు ఈ యాంకర్‌లను చూడగలరు, ఈ AI యాంకర్లు దేశంలో జరుగుతున్న వ్యవసాయ పరిశోధన మరియు ప్రపంచ స్థాయిలో వ్యవసాయంలోని పోకడల గురించి అవసరమైన ప్రతి సమాచారాన్ని అందిస్తారు. మండీలు, వాతావరణంలో మార్పులు లేదా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఏదైనా ఇతర సమాచారం. ఈ యాంకర్లలో ఒక ప్రత్యేక విషయం ఏమిటంటే, వారు దేశ విదేశాల్లోని యాభై భాషల్లో మాట్లాడగలరు.

DD కిసాన్ దేశంలోని ఏకైక TV ఛానెల్, ఇది భారత ప్రభుత్వంచే స్థాపించబడింది మరియు రైతులకు అంకితం చేయబడింది. ఈ ఛానెల్ 26 మే 2015న స్థాపించబడింది.

డిడి కిసాన్ ఛానెల్‌ని స్థాపించడం యొక్క లక్ష్యం వాతావరణం, ప్రపంచ మరియు స్థానిక మార్కెట్లు మొదలైన వాటి గురించి రైతులకు ఎల్లప్పుడూ తెలియజేయడం, తద్వారా రైతులు ముందుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవచ్చు మరియు సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. DD కిసాన్ ఛానెల్ గత 9 సంవత్సరాలుగా ఈ ప్రమాణాలకు అనుగుణంగా ఉంది.

డిడి కిసాన్ ఛానల్ దేశంలోని వ్యవసాయ మరియు గ్రామీణ సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ప్రగతిశీల రైతుల ప్రయత్నాలను ప్రజలందరి ముందుకు తీసుకురావడానికి మరియు వారికి విద్యను అందించడం ద్వారా సమగ్ర అభివృద్ధి వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేస్తోంది.

DD కిసాన్ ఛానెల్ వ్యవసాయం యొక్క త్రిమితీయ భావనను బలోపేతం చేస్తోంది, ఇందులో సమతుల్య వ్యవసాయం, పశుపోషణ మరియు తోటల పెంపకం ఉన్నాయి.

రెండు పథకాలు వరల్డ్ యూత్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో క్యాడెట్

న్యూఢిల్లీ, మే 23 :జార్ఖండ్ స్టేట్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ (ఝాఖూ) క్యాడెట్ అయిన బాబులాల్ హెంబ్రోమ్ ఎచిఈ వరల్డ్ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు కాంస్య పతకాలను సాధించాడు.

పెరూలోని లిమాలో జరుగుతున్న ఛాంపియన్‌షిప్‌లో బాబూలాల్ 49 కిలోల స్నాచ్ మరియు క్లీన్ ఢ జెర్క్ విభాగాల్లో మూడో స్థానంలో నిలిచాడు.

జార్ఖండ్ స్టేట్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ (ఝాఖూ)కి సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్, బొగ్గు బేరింగ్ రాష్ట్రాల్లో క్రీడా సౌకర్యాలను ప్రోత్సహించే ప్రయత్నంలో మద్దతునిస్తుంది.

రాంచీలోని ఈ ప్రతిష్ఠాత్మక క్యాంపస్‌లో 500 మంది క్రీడాకారులు అధికారిక విద్యతో పాటు శిక్షణ పొందుతున్నారు. బాబూలాల్ సాధించిన ఈ ఘనత బొగ్గును కలిగి ఉన్న రాష్ట్రాల్లో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి అఐఒ మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నాలకు ఆమోదం. ఇంకా, ఆఖీ చొరవ కింద ప్రతి 7 అనుబంధ సంస్థల్లో "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ స్పోర్ట్స్"ని ఏర్పాటు చేయాలని బొగ్గు మంత్రిత్వ శాఖ యోచిస్తోంది.

ఎన్‌డిఏ అకాడమీ యొక్క 146వ కోర్సు యొక్క పాసింగ్ అవుట్ పరేడ్‌ని సమీక్షించిన ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే

న్యూఢిల్లీ, మే 23 :చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే 24 మే 2024న ఖడక్‌వాస్లాలోని ఔఆంలోని ఖేతర్‌పాల్ పరేడ్ గ్రౌండ్‌లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ యొక్క 146వ కోర్సు యొక్క పాసింగ్ అవుట్ పరేడ్‌ను సమీక్షించారు. మొత్తం 1265 మంది క్యాడెట్లు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు, ఇందులో 337 మంది క్యాడెట్లు ఉన్నారు. పాసింగ్ అవుట్ కోర్సు. ఇందులో భూటాన్, తజికిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, మయన్మార్ ఢ మాల్దీవులతో సహా స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి 19 మంది క్యాడెట్‌లతో సహా 199 మంది ఆర్మీ క్యాడెట్‌లు, 38 నేవల్ క్యాడెట్లు ఢ 100 ఎయిర్ ఫోర్స్ క్యాడెట్‌లు ఉన్నారు. 24 మంది మహిళా క్యాడెట్‌ల బృందం, ప్రస్తుతం వారి మూడవ మరియు నాల్గవ టర్మ్ శిక్షణలో ఉన్నవారు కూడా పరేడ్‌లో పాల్గొన్నారు.

సైనిక నాయకత్వానికి ఊయల అని పిలవబడే NDA దేశం యొక్క ప్రధాన జాయింట్ సర్వీసెస్ శిక్షణా సంస్థ. 146వ కోర్సు జూన్ 2021లో ప్రారంభించబడింది మరియు మూడు సంవత్సరాల కఠినమైన సైనిక శిక్షణను పూర్తి చేసిన తర్వాత క్యాడెట్‌లు ఒక గొప్ప ఉత్సవ కార్యక్రమంలో ఉ త్తీర్ణులయ్యారు. క్యాడెట్లు ఇప్పుడు వారి సంబంధిత ప్రీ-కమిషనింగ్ ట్రైనింగ్ అకాడెమిక్స్‌లో చేరతారు.

బెటాలియన్ క్యాడెట్ కెప్టెన్ (బిసిసి) శోభిత్ గుప్తా మొత్తం మెరిట్ ఆర్డర్‌లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రపతి బంగారు పతకాన్ని, అకాడమీ క్యాడెట్ అడ్జుటెంట్ (ఎసిఏ) మాణిక్ తరుణ్ ఓవరాల్ మెరిట్ ఆర్డర్‌లో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రపతి రజత పతకాన్ని, బిసిసి అన్నీ నెహ్రా గెలుచుకున్నారు. మెరిట్ మొత్తం క్రమంలో మూడవ స్థానంలో నిలిచినందుకు రాష్ట్రపతి కాంస్య పతకం. గోల్ఫ్ స్క్వాడ్రన్ ప్రతిష్ఠాత్మకమైన 'చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ బ్యానర్'ను కైవసం చేసుకుంది, ఇది పరేడ్ సమయంలో ప్రదర్శించబడిన ఛాంపియన్ స్క్వాడ్రన్‌గా నిలిచింది.

ఉత్తీర్ణత సాధించిన కోర్సు క్యాడెట్లను, పతక విజేతలను మరియు వారి కృషి మరియు అద్భుతమైన ప్రదర్శనల కోసం ఛాంపియన్ స్క్వాడ్రన్‌ను సమీక్ష అధికారి అభినందించారు. సాయుధ దళాలలో చేరడానికి ప్రేరణ పొందిన వారి వార్డులను పంపినందుకు పాసింగ్ అవుట్ కోర్సు యొక్క గర్వించదగిన తల్లిదండ్రులకు అతను తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాడు. క్యాడెట్‌లు సేవలో ఎదుగుతున్నప్పుడు ఉమ్మడి స్ఫూర్తిని మరింత పెంపొందించుకోవాలని అతను ప్రోత్సహించాడు మరియు సాంకేతికతతో ఎక్కువగా నడిచే సైనిక వ్యవహారాలలో విప్లవం గురించి కూడా నొక్కి చెప్పాడు.

ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌ను అనుసరించి హాట్ ఆఫ్ రిమెంబరెన్స్, నేషనల్ డిఫెన్స్ అకాడమీలో జరిగిన గంభీరమైన కార్యక్రమంలో, ఆర్మీ స్టాఫ్ చీఫ్ పవిత్రమైన ఆవరణలో వారి పేర్లు చెక్కబడిన ధైర్య హృదయాలకు నివాళు లర్పించారు. హాట్ ఆఫ్ రిమెంబరెన్స్ 10 నుండి 17వ కోర్సు NDA యొక్క క్యాడెట్‌లచే నిర్మించబడింది మరియు అప్పటి నుండి ధైర్యం, ధైర్యం మరియు నిస్వార్థ సేవలకు చిహ్నంగా ఉంది. ఈ పవిత్రమైన స్మారక చిహ్నం యొక్క గోడలు గత 75 సంవత్సరాలుగా నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వవిద్యార్థి చేసిన అచంచలమైన ధైర్యం, పరాక్రమం మరియు అసంఖ్యాక త్యాగాల సాగాలను పఠించాయి.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలు

అమరావతి, మే 23 : పదో తరగతి సప్లమెంటరీ పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో వారికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం విద్యార్థులను ఆసుప్రతికి తరలించారు. సూర్యతండాకు చెందిన విద్యార్థి గణేష్ నాయక్ పదో తరగతిలో పరీక్ష తప్పాడు. ఆ పరీక్షను రాసేందుకు ఇవాళ మండల కేంద్రమైన తుగ్గలి జడ్పీ పాఠశాలకు వెళ్లేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో తన మిత్రులు సూర్య తండ చరణ్ నాయక్, బాడతాండ చరణ్ నాయక్‌లతో కలిసి ద్విచక్ర వాహనంపై తుగ్గలికి వస్తుండగా గుత్తి పత్తికొండ రహదారి పై పంజాబ్ దాబా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో వారు ముగ్గురు తీవ్ర గాయాలు గురయ్యారు. దీంతో వారు అనంతపురం జిల్లా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గణేష్ నాయక్ పరీక్షలకు హాజరు కాలేకపోయారు. ఈ విషయంపై తుగ్గలి ఎస్సై మల్లికార్జున కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జూన్ 20 నుంచి పాలిసెట్ కౌన్సెలింగ్..

హైదరాబాద్, మే 23 :తెలంగాణలో పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. రెండు విడుతల్లో కౌన్సెలింగ్ ఉండనుంది. జూన్ 20న పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జూన్ 22న తొలి విడత వెబ్ ఆప్షన్లు, జూన్ 30న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉండనుంది. జులై 7న రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. జులై 9న రెండో విడత వెబ్ ఆప్షన్లు, జులై 13న రెండో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇంటర్నల్ స్లైడింగ్‌ని కన్వీనర్ ద్వారా చేపట్టాలని నిర్ణయిం చారు. జులై 21 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశమి చ్చారు. జులై 24న సీట్లను కేటాయించి జులై 23న స్పాట్ అడ్మిషన్ మార్గదర్శకాలను విడుదల చేస్తారు.

స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి 17 మంది క్యాడెట్‌లకు డిగ్రీలు ప్రదానం

న్యూఢిల్లీ, మే 23 :నేషనల్ డిఫెన్స్ అకాడమీ యొక్క 146వ కోర్సు యొక్క కాన్వొకేషన్ వేడుక మే 23, 2024న పూణేలోని ఔఆంలోని హబీబుల్లా హాల్‌లో జరిగింది. మొత్తం 205 మంది క్యాడెట్‌లకు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి ప్రతిష్ఠాత్మకమైన బ్యాచిలర్స్ డిగ్రీని ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాచల్ ప్రదేశ్ సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, ధర్మశాల ఢ వైస్ ఛాన్సలర్ (అదల్ ఛార్జ్), హిమాచల్ ప్రదేశ్ యూనివర్శిటీ, సిమ్లా, ప్రొఫెసర్ (డా) సత్ ప్రకాష్ బన్సాల్.

సైన్స్ స్ట్రీమ్‌లో మొత్తం 82 మంది క్యాడెట్‌లు, కంప్యూటర్ సైన్స్ స్ట్రీమ్‌లో 84 మంది క్యాడెట్‌లు, ఆర్ట్స్ స్ట్రీమ్‌లో 39 మంది క్యాడెట్‌లకు డిగ్రీ ప్రదానం చేశారు. కాన్వొకేషన్ వేడుకలో స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి 17 మంది క్యాడెట్‌లకు కూడా డిగ్రీలు ప్రదానం చేశారు. అదనంగా, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ క్యాడెట్‌ల 132 మంది క్యాడెట్‌లతో కూడిన ః టెక్ స్ట్రీమ్ కూడా 'మూడు సంవత్సరాల కోర్సు పూర్తి' సర్టిఫికేట్‌ను పొందింది, ఎందుకంటే ఈ నేవల్ మరియు ఎయిర్ ఫోర్స్ క్యాడెట్‌లు వారి సంబంధిత పూర్వ శిక్షణలో ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసిన తర్వాత డిగ్రీని ప్రదానం చేస్తారు. కమిషనింగ్ ట్రైనింగ్ అకాడెమిక్స్ అంటే ఇండియన్ నేవల్ అకాడమీ, ఎజిమల మరియు ఎయిర్ ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్, వరుసగా.

స్ప్రింగ్ టర్మ్ - 2024 యొక్క విద్యా నివేదిక సమర్పించబడింది. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ప్రముఖ శిక్షణా అకాడమీలలో ఒకటైన వారి కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినందుకు పాసింగ్ అవుట్ కోర్సు యొక్క క్యాడెట్‌లను ముఖ్య అతిథి తన కాన్వొకేషన్ ప్రసంగంలో అభినందించారు. భారత సాయుధ దళాల ఈ ప్రతిష్ఠాత్మక 'ట్రై సర్వీసెస్' శిక్షణా సంస్థలో చేరేందుకు తమ వార్డులను ప్రేరేపించిన తల్లిదండ్రులందరికీ ఆయన అభినందనలు మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మత్స్యకారుల వలకు చిక్కిన భారీ చేప..

నిజామాబాద్, మే 23 :డొంకేశ్వర్ మండలంలోని నడుకుడా గోదావరి పరివాహక ప్రాంతంలో మత్యకారులకు భారీ చేప చిక్కింది. చేపల వేటకు వెళ్లిన అన్నారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రవి అనే మత్సకారుని వలలో భారీ చేప చిక్కుకుంది. భారీ చేప కట్ల బొచ్చ రకానికి చెందినదిగా, దాని బరువు 23కిలోలు ఉందని, ఆ చేపను నందిపేట గ్రామానికి చెందిన వ్యక్తికి విక్రయించినట్లు మత్యకారుడు ఎర్రోళ్ల రవి తెలిపారు.

చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం, మే 23 :(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ఉబ్బనపల్లి సాంబశివరావు-సుధారాణి దంపతుల కుమార్తెలు మంజు భార్గవి, రిషితల ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపూడి రోశయ్య, రాయల పుల్లయ్య, కొనకంచి మోషే తదితరులు పాల్గొన్నారు.

సముద్రంలో చమురు చిందటాలను ఎదుర్కోవడంలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడానికి

పశ్చిమ బెంగాల్‌లో పొల్యూషన్ రెస్పాన్స్ సెమినార్ & మాక్ డ్రిల్‌ను నిర్వహించింది

న్యూఢిల్లీ, మే 24 :ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఎఅఉ) మే 22-23, 2024న హల్దియాలోని హెడ్‌క్వార్టర్స్ కోస్ట్ గార్డ్ డిస్ట్రిక్ట్ నెం. 8 (పశ్చిమ బెంగాల్)లో 'కాలుష్య ప్రతిస్పందన సెమినార్ మరియు మాక్ డ్రిల్'ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ ఏజెన్సీల నుండి కీలకమైన వాటాదారులను సేకరించారు. చమురు నిర్వహణ ఏజెన్సీలతో, సముద్రంలో చమురు చిందటాలను ఎదుర్కోవడంలో ఉన్న క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడానికి. పాల్గొనేవారు టేబుల్-టాప్ వ్యాయామంలో నిమగ్నమై, వారి ప్రతిస్పందన సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ప్రమేయం ఉన్న అన్ని పక్షాల మధ్య సినర్జీని పెంపొందించడానికి అనుకరణ దృశ్యాలపై సహకరించారు. పర్యావరణ సంక్షోభాల కోసం వారి సంసిద్ధతను మరింత మెరుగుపరచడానికి పాల్గొనేవారికి ఆచరణాత్మక అనుభవాన్ని అందించే అత్యాధునిక కాలుష్య ప్రతిస్పందన పరికరాలు ప్రదర్శించబడ్డాయి.

కమాండర్ ఆఫ్ హెడ్‌క్వార్టర్స్ కోస్ట్ గార్డ్ డిస్ట్రిక్ట్ నెం. 8 (పశ్చిమ బెంగాల్) సినర్జీ యొక్క ప్రాముఖ్యతను మరియు జాతీయ చమురు చిందటం విపత్తు ఆకస్మిక ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడం గురించి నొక్కిచెప్పారు. అతను సముద్ర వనరులను రక్షించే సమిష్టి బాధ్యతను ఎత్తిచూపారు

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

– మేకల మల్లిబాబు యాదవ్,గింజల నర్సిరెడ్డి,దమ్మాలపాటి సత్య నారాయణ

ఖమ్మం, మే 24 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్య నారాయణ పిలుపునిచ్చారు.

శుక్రవారంనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కామేపల్లి మండలంలోని సాతాని గూడెం బాసిత్ నగర్, జగన్నాథ్ తండా, టేకులపల్లి, మద్దులపల్లి గ్రామాలలో పర్యటించి పట్టభద్రులను కలిసి చైతన్య స్ఫూర్తిగా నిలిచిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పట్టభద్రుల సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలు నుండి తన సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ కెసిఆర్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర వహించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని రెండు సంవత్సరముల క్రితం టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిపై ఇండిపెండెంట్ గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్నను గెలిపించుకొని శాసనమండలికి పంపించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. గతంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అధికార పార్టీ అక్రమ కేసులు బనాయించి మల్లన్నను జైలుకు పంపించడం జరిగిందని ఇప్పటికీ పోలీస్ స్టేషన్ లకు కోర్టుకి వాయిదాలకు తిరుగుతూ వున్నాడని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ ఈనాటికీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు దగ్గరవుతున్న మల్లన్నకు పట్టభద్రులంతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా మల్లిబాబు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, దమ్మాలపాటి రాంబాబు, కీసర నర్సిరెడ్డి, ఎంపీటీసీలు జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, రదబోతు గోపిరెడ్డి, ఇమ్మడి రామనాథం, కాట్రాల వీరబాబు, భూక్య కిషన్, బానోత్ రాందాస్, జాజిరి రాము, వీరన్న, దుబాయ్ రవి, కోలం రమేష్, ధరావత్ బాబు, గుగులోత్ కుమార్, సూర నాగేశ్వరరావు, ధరావత్ బాబు, కన్నబోయిన శ్రీను, సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు కోడిరెక్క ఉమాశంకర్ s మా మద్దతు

– టిఎల్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వంకుదోత్ రాంబాబు

ఖమ్మం, మే 24 :(నేటినిజం ప్రతినిధి): వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో తెలంగాణ ఉద్యమకారు డు మా తోటి ప్రైవేట్ అధ్యాపకుడు కోడిరెక్క ఉమా శంకర్ కే మా మద్దతు 14సంవత్సరాలుగా ప్రైవేట్ అధ్యాపకుడిగా పనిచేస్తూ ప్రైవేట్ ఉద్యోగుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా అతనికే ఓటు వేసి గెలిపించాలని ప్రైవేట్ అధ్యాపకులను కోరారు. పట్టభద్రులు అందరూ సీరియల్ నంబర్ 23పై అమూల్యమైన మొదటి (1)ప్రాధాన్యత ఓటును వేసి ఉమాశంకర్ ని గెలిపించాలనికోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ, మే 24: (నేటినిజం ప్రతినిధి)హనుమకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను వేగవంతంగా ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని బైరాన్ పల్లి, హరిశ్చంద్ర నాయక్ తండా, కొత్తపల్లి, అర్వపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న బైరాన్ పల్లి లోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, ఎంపీడీవో ప్రవీణ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

దూరదర్శన్‌లోకి ఏఐ యాంకర్లు వచ్చేశారు..

హైదరాబాద్, మే 24 :రైతుల కోసం ప్రారంభించిన ప్రత్యేక ఛానెల్ "డిడి కిసాన్" మే 26తో తొమ్మిదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా దూరదర్శన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఏఐ యాంకర్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. న్యూస్ రీడింగ్ కోసం ఏఐ క్రిష్, ఏఐ భూమి పేరిట ఇద్దరు యాంకర్లను తీసుకురానున్నట్లు వెల్లడించింది. దీంతో దేశంలో ఏఐ యాంకర్లు ఉన్న తొలి ప్రభుత్వ టీవీ ఛానల్ ఇదే అవుతుంది.

ఈ యాంకర్లు ఏఐ కనెక్టెడ్ కంప్యూటర్లని.. ఇవి కూడా మనుషుల్లాగే పనిచేస్తాయని డీడీ కిసాన్ తెలిపారు. ఈ ఏఐ యాంకర్లు వ్యవసాయ రంగ పరిశోధనలు, మార్కెట్‌లో ధరలు, ప్రభుత్వ పథకాలు.. అలాగే వాతావరణ సమస్యలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని అందజేస్తారని.. ఈ ఏఐ యాంకర్లు 50 భాషల్లో మాట్లాడగలరని డీడీ కిసాన్ వెల్లడించింది.

ఓబీసీ హోదాను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పును బిజెపి స్వాగతిస్తుంది

– హై కోర్టు ఇచ్చిన తీర్పును పాటించని మమతకు సీఎం పదవిలో ఉండే అర్హత లేదు

– బెంగాల్ లో హిందువులు కూడా ఉద్యోగాలకోసం మతమార్పిడి చేసుకోవాల్సిన దుస్థితి

–మమతాబెనర్జీ ప్రభుత్వం హిందూ మతమార్పిడిని ప్రోత్సహిస్తుంది

హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పశ్చిమ బెంగాల్ లో చట్ట విరుద్ధంగా ముస్లిం ఉపకులాలకు ఇచ్చిన ఓబీసీ హోదాను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పునివ్వడాన్ని బిజెపి స్వాగతిస్తున్నట్లు మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,బార్ కౌన్సిల్ వైస్ చర్మెన్ సునీల్ గౌవ, బాబ్బురి శ్రీనివాస్ గౌడ్ ,జి.మల్లేశం గౌడ్ లతో కలిసి మాట్లాడారు. హిందూ వ్యతిరేక కుట్రలో భాగంగా రిజర్వేషన్లు మమతా బెనర్జీ ప్రభుత్వం చేసింది. మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేయాలని కలకత్తా హై కోర్టు ఇచ్చిన తీర్పును పాటించనివాళ్లకు సీఎం పదవిలో ఉండే అర్హత లేదన్నారు .మమతాబెనర్జీ ప్రభుత్వం మత రాజకీయాలతో బెంగాల్ లో హిందువులు కూడా ఉద్యోగాలకోసం మతమార్పిడి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీనిని బట్టి చుస్తే మమతాబెనర్జీ ప్రభుత్వం హిందూ మతమార్పిడిని ప్రోత్సహించిందన్నది స్పష్టమవుతున్నన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు సమాజం లో సమానత్వం కోసం రిజర్వేషన్లు కల్పించారు.దశాబ్దాలుగా విద్య, ఆర్థిక రంగంలో వెనుకబడిన రంగాలను రిజర్వేషన్ల ప్రక్రియతో విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించి బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకులను మార్చి ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ గా మార్చేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు..బిజెపి 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లను రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోంది.భారతదేశంపై దండయాత్రలు చేసిన గజనీ, ఘోరీల కంటే ఘోరంగా రిజర్వేషన్లపై చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనం కోసం అక్రమంగా చొరబడ్డ రోహింగ్యాలకు ప్రభుత్వంలో,సైన్యంలో కూడా ఉద్యోగాలు కల్పించాలని మమతా బెనర్జీ దురాలోచన చేస్తున్నారు.మతపరమైన రిజర్వేషన్లతో 70 నుండి 75 శాతం మేర హిందువులు, బీసీలకు మమతా బెనర్జీ వెన్నుపోటు పొడిచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీసీ కమిషన్ ద్వారా కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు ఇస్తామని లేఖ విడుదల చేశారు.మొదటి అసెంబ్లీ ఐపోయినా ఇంతవరకు అమలు చెయ్యలేదు.బీసీ రిజర్వేషన్లు తేల్చకుండా స్థానిక ఎన్నికలకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది.బీసీ రిజర్వేషన్ల అమలు సాధనకు అవసరమైతే మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమం చేస్తాం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వద్దకు వెళ్లాలి.సంవత్సరానికి బీసీ వెల్ఫేర్ కోసం 20 కొట్లు కేటాయించాలి.కాంగ్రెస్ కు చెందిన ప్రతి నాయకుడి డీఎన్ఏ లో బీసీ వ్యతిరేకతే ఉంది. ఇది ఒక బీసీ నాయకుడిగా నేను చెబుతున్నా.పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ తర్వాత వెస్ట్ బెంగాల్ లో రాజకీయంగా భారీ మార్పులు జరగబోతున్నాయి. బెంగాల్ లో బిజెపి మెజారిటీ సీట్లు గేలవబోతోంది.

నకిలీ విత్తనాల తయారీ రాకెట్ గుట్టురట్టు.. రూ. లక్షల విలువైన విత్తనాలు పట్టివేత

ఆదిలాబాద్, మే 24 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ ఏరియాలో ఓ గోదాం లో అక్రమంగా నకిలీ విత్తనాల ప్యాకెట్లను తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. శుక్రవారం మధ్యాహ్నం విజిల్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నకిలీ విత్తనాల రాకెట్ ను బట్టబయలు చేశారు. దస్నాపూర్ ఏరియాలో ఉన్న గోదాములో నకిలీ పత్తి విత్తనాలను ఆకర్షణీయమైన బ్రాండెడ్ ప్యాకెట్లలో నింపి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా తో పాటు మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నారు.

నకిలీ సీడ్స్ లూజ్ విత్తనాలను గోదాంలో అక్రమార్కులు కూలీల ద్వారా బ్రాండెడ్ కంపెనీల పేరిట విత్తనాల తయారు చేస్తు రైతులకు అంటగడుతున్నారు.

ఏ కంపెనీ కావాలంటే ఆ కంపెనీ బ్రాండెడ్ పేరుతో ప్యాక్ చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్న ముఠాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని నిందితులు ముగ్గురిని అరెస్టు చేశారు. మీనాక్షి ,పాండురంగ, జె16, బోల్ గాడ్,, పుడమి వివిధ రకాల బ్రాండెడ్ కంపెనీల పేరిట పత్తి ప్యాకెట్లలో నకిలీ విత్తనాల ప్యాక్ చేస్తు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది.

అగ్రికల్చర్ అధికారి పుల్లయ్య, డి.ఎస్.పి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జాయింట్ టాస్క్ ఫోర్స్ గోదాం పై దాడి చేసి లక్షల విలువైన విత్తనాల బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.

సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించి కేసులు నవోదు చేశారు. అమాయక రైతులను ఒరిజినల్ బ్రాండెడ్ బ్రాకెట్ల పేరిట నకిలీ విత్తనాలు అంట కడుతు లక్షల్లో వ్యాపారం సాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఎఫ్‌టిఐఐ విద్యార్థి 'లా సినెఫ్' అవార్డును అందుకున్నాడు

న్యూఢిల్లీ, మే 24 :ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా విద్యార్థి చిదానంద్ నాయక్ రూపొందించిన "సన్‌ఫ్లవర్స్ వేర్ ది ఫస్ట్ వన్స్ టు సో", ఫ్రాన్స్‌లోని 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ షార్ట్‌గా కేన్స్ లా సినీఫ్ అవార్డును అందుకుంది. విద్యార్థి డైరెక్టర్ శ్రీ చిదానంద్ నాయక్ అవార్డును అందుకున్న ఉత్సవంలో 23 మే 2024న విజేతను అధికారికంగా ప్రకటించారు.

ఈ చిత్రానికి దర్శకత్వం చిదానంద ఎస్ నాయక్, ఛాయాగ్రహణం సూరజ్ ఠాకూర్, ఎడిటింగ్ మనోజ్ వి, సౌండ్: అభిషేక్ కదమ్.

భారతీయ సినిమాకు ఇది చారిత్రాత్మక ఘట్టం. భారతీయ చలనచిత్రాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయి, ప్రత్యేకించి ఈఎఎ గత కొన్ని సంవత్సరాలుగా ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతున్న దాని విద్యార్థుల చిత్రాలతో కేన్స్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. 73వ కేన్స్‌లో మరో ఈఎఎ విద్యార్థి చిత్రం 'అయిఆఊ' అవార్డును గెలుచుకున్న నాలుగు సంవత్సరాల తర్వాత ప్రస్తుత గుర్తింపు వచ్చింది. 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతదేశం నుండి వివిధ విభాగాల్లో బహుళ ఎంట్రీలు వచ్చాయి. పాయల్ కపాడియా, మైసం అలీ, సంతోష్ శివన్, చిదానంద్ గా నాయక్ మరియు ిసారి. 2022లో FTIIలో చేరడానికి అతని బృందం వంటి అనేక మంది ఈఎఎ పూర్వ విద్యార్థులు ఈ సంవత్సరాల కేన్స్‌లో గుర్తింపు పొందారు.

''పొద్దుతిరుగుడు పువ్వులు మొదటగా తెలిసినవి'' అనేది గ్రామంలోని కోడిని దొంగిలించే వృద్ధ మహిళ యొక్క కథ, ఇది సమాజాన్ని గందరగోళంలోకి నెట్టివేస్తుంది. రూస్టర్‌ను తిరిగి తీసుకురావడానికి, వృద్ధురాలి కుటుంబాన్ని ప్రవాసంలోకి పంపుతూ ఒక జోస్యం చెప్పబడింది.

ఈ ఈఎఎ చిత్రం ిఎ వింగ్ యొక్క ఒక–సంవత్సర కార్యక్రమం యొక్క నిర్మాణం, ఇక్కడ వివిధ విభాగాలకు చెందిన నలుగురు విద్యార్థులు అంటే దర్శకత్వం, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ ఒక ప్రాజెక్ట్ కోసం సంవత్సరాంత సమన్వయ వ్యాయామంగా కలిసి పనిచేశారు. ఈ చిత్రానికి దర్శకత్వం చిదానంద ఎస్ నాయక్, ఛాయాగ్రహణం సూరజ్ ఠాకూర్, ఎడిటింగ్ మనోజ్ వి, సౌండ్: అభిషేక్ కదమ్. ఈ విద్యార్థులు వారి చివరి సంవత్సరం సమన్వయ వ్యాయామంలో భాగంగా చలనచిత్రంపై పనిచేశారు మరియు 2023లో FTII నుండి ఉత్తీర్ణులయ్యారు.

ప్రతిష్టాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో FTIIయొక్క 1–సంవత్సర టెలివిజన్ కోర్సు నుండి ఒక విద్యార్థి ఎంపికై గెలుపొందడం ఇదే మొదట ముందు, చిదానంద్ గా నాయక్ కూడా 53వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఆఫ్ ఇండియా లో 75 క్రియేటివ్ మైండ్స్‌లో ఒకరిగా ఎంపికయ్యాడు, ఇది సినిమా రంగంలో వర్ధమాన యువ కళాకారులను గుర్తించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి I&B మంత్రిత్వ శాఖ యొక్క చొరవ.

ఎఫ్‌టిఐఐ ప్రెసిడెంట్ శ్రీ ఆర్.మాధవన్ సినిమా స్టూడెంట్ యూనిట్ మొత్తానికి అభినందనలు తెలిపారు. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం కోసం శ్రీ చిదానంద నాయక్‌కు మరియు 'సన్‌ఫ్లవర్స్ వర్ద ఫస్ట్ వోన్స్' టీమ్‌కి అభినందనలు. ఇది మరెన్నో అసాధారణమైన గుర్తింపు మరియు ప్రేమతో కూడిన విశిష్టమైన కెరీర్‌కు నాంది మాత్రమే. అలాగే, అటువంటి ప్రపంచ స్థాయి ప్రతిభను వెలికితీసినందుకు FTII యొక్క సిబ్బంది మరియు పరిపాలనాదక్షులందరికీ పెద్ద ఉల్లాసం మరియు గౌరవం.

'లా సినీఫ్' అనేది కొత్త ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఉత్సవం యొక్క అధికారిక విభాగం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న చలనచిత్ర పాఠశాలల నుండి చిత్రాలను గుర్తిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 555 ఫిల్మ్ స్కూల్స్ సమర్పించిన మొత్తం 2,263 చిత్రాల నుండి ఎంపిక చేసిన 18 షార్ట్‌లలో (14 లైవ్–యాక్షన్ మరియు 4 యానిమేషన్ ఫిల్మ్‌లు) ఈ చిత్రం ఒకటి.

కిషన్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోంది

– ప్రభుత్వాల ను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు ప్రొఫెసర్లు

– పిసిసి వైస్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి

హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); బిఆర్ఎస్ పార్టీ కి చెందినా 25 మంది ఎంఎల్ఏలు కాంగ్రెస్ లో చేరుతున్నారని కేంద్ర మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నట్లు పీసిసి వైస్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి స్వాగతించారు.శుక్రవారం గాంధీ భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ ఐనట్టున్నారన్నారు.ఐదేళు సీఎం రేవంత్.. కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛభుత్వాల ను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు ప్రొఫెసర్లుబీజేపీ మళ్ళీ కేంద్రంలో అధికారం లోకి రాదని తేలిపోయింది. అందుకే రోజుకో బాషా.. రోజుకో వేషం. పదేళ్లు.. కేటీఆర్.. హరీష్ లు దందాలే చేశారా..?మీరు చేశారు కాబట్టి మేము కూడా చేశాం అనుకుని భ్రమ పడుతున్నారు. కిషన్ రెడ్డి చాలా గొప్పవాడు . అటల్ బీహార్ వాజ్ పాయ్ దారిలో నడుస్తున్నట్టు కనిపించింది . మంచి పని చేస్తే.. ప్రతిపక్షం లో ఉన్నా.. ప్రశంసించే గుణం వాజ్ పాయ్ ది . నిండు పార్లమెంట్ లో ఇందిరాగాంధీ ని దుర్గ మాత తో పోల్చాడు కిషన్ రెడ్డి 25 మంది బిఆర్ఎస్ పార్టీ లు కాంగ్రెస్ లో చేరుతున్నారు అనేది స్వాగతిఅన్నాం . కిషన్ రెడ్డి ది గొప్ప మనసు . 25 మంది బిఆర్ఎస్ పార్టీ లు కాంగ్రెస్ లో చేరుతున్నారు అంటే.. ఐదు నెలల కాంగ్రెస్ పాలన బాగుందని అర్థం . కాంగ్రెస్.. రాష్ట్రంలో మంచి పాలన ఉందని ప్రశంస మాకు మంచిదే . బీజేపీ లో ఉన్న ఐదుగురిలో కూడా కొందరు బయటకు వస్తారు అని అనుకుంటున్నాం. డైరెక్ట్ గా బిఆర్ఎస్ పార్టీ లు... ఇండైరెక్టు గా బీజేపీ ఎంఎల్ఏలు వస్తున్నట్టు కిషన్ రెడ్డి చెప్పారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలు మాకు సంతోషాన్ని ఇచ్చాయన్నారు.వరి గురించి కిషన్ రెడ్డి కి అవగాహన లేదు అవగాహన పెంచుకుని మాట్లాడితే బాగుంటుంది అని సలహామద్దతు ధర ఫిక్స్ చేసేదే కేంద్రం.. కానీ రాష్ట్ర ప్రభుత్వం మీద మాట్లాడి రైతులను కన్ఫ్యూజ్ చేయొద్దు . ప్రభుత్వాల ను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు ప్రొఫెసర్లు . తెలంగాణ లో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా పడగొట్టే అవకాశం లేదు . బీజేపీ కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి వస్తుంది అని నమ్మకం పోయింది అందుకే మోడీ ఎన్నికల ప్రచారం ఏ రాష్ట్రం వచ్చినా.. ఆ వేషం వేస్తున్నాడని ఏద్దేవ చేసారు. రంజాన్ రోజు ముస్లింలు మా ఇంటికి బిర్యానీ పంపించే వాళ్ళు అని మోడీ చెప్పారు ప్రభుత్వం రాదని భయం పట్టుకుని మాట్లాడుతున్నాడు వేషం మారింది.. బాషా మారింది వంగి వంగి దండాలు పెడుతున్నాడు మోడీ కేటీఆర్ ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నడు . కేటీఆర్ మాట్లాడినా.. హరీష్ మాట్లాడినా రేవంత్ మీద బురద జల్లడమే . పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా దందా చేశారా..? . మీరు చేశారు కాబట్టి.. మేము కూడా చేస్తాం అనుకుని మాట్లాడుతున్నాడు కేటీఆర్. 25 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలను కిషన్ రెడ్డి మా పార్టీలోకి పంపిస్తున్నారు. తెలంగాణ లో హత్యా రాజకీయాలు లేవు.. ప్రభుత్వం దాన్ని ప్రోత్సహిం చదు కేటీఆర్.. జూపల్లి మీద అబండాలు వేస్తున్నాడు రాజకీయ విలువల గురించి కేటీఆర్ మాట్లాడ ఎతున్నతే నవ్వొస్తుంది . గతం మీరు వ్యాపారస్తులను బెదిరించలేదా మహిళల్ని అపహరించుకుని పోలేదా..? మా పాలన లో పోలీసుల తో వేధింపులు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, మే 24 : బీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్తలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించారు. ఈఘటనకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కార్యకర్తలకు పార్టీ తాను అండగా నిలుస్తామన్నారు. వారికి ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

ఈ ఘటనపై ఎమ్మెల్యే చట్టం తనపని తాను చేసుకుంటుందన్నారు.

ఆహ్వానం

దివిసీమ మణిదీపం, తెలుగు భాషోద్యమ రథసారథి,
ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి
శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారికి
తెలుగు భాషాభిమానులందరూ కలిసి నిర్వహిస్తోన్న
68వ జన్మదిన మహోత్సవం
న్యూజెర్సీ (అమెరికా) అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై, ప్రజాసేవలోనూ,
తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణలోనూ
శ్రీ మండలి బుద్ధప్రసాద్ సేవలను ప్రస్తుతిస్తూ తీర్మానించిన సందర్భంగా

అభినందన
సుప్రసిద్ధ సాహితీవేత్త కీ.శే. శ్రీరమణ రచన
విశ్వనాథ సాహిత్య అకాడెమీ ప్రచురణ
వ్యాసరమణీయం
కృతిసమర్పణ సభ



26-05-2024 ఆదివారం ఉ॥ 10-30 గంటలకు
గాంధీ క్షేత్రం, అవనిగడ్డ, కృష్ణాజిల్లా

కృతి స్వీకారం : శ్రీ మండలి బుద్ధప్రసాద్
ఆత్మీయ అతిథులు : శ్రీ బుర్రా సాయిమాధవ్, సుప్రసిద్ధ సినీ రచయిత
'గజల్ మ్యాస్ట్రో' శ్రీ గజల్ శ్రీనివాస్, ముమ్మారు ప్రపంచ రికార్డుల కర్త
శ్రీ వి. లక్ష్మణరెడ్డి, జన చైతన్య వేదిక
శ్రీ కొప్పర్తి రాంబాబు, AGM (Retd), ఇండియన్ బ్యాంక్
గౌరవ అతిథి : శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్, VIVA-VVIT అధ్యక్షులు
'వ్యాస రమణీయం' గ్రంథ పరిచయం : శ్రీ మోదుగుల రవికృష్ణ, కార్యదర్శి, విశ్వనాథ సాహిత్య అకాడెమీ
సభానిర్వహణ : డా॥ జి వి పూర్ణచందు, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

తెలుగు భాషాభిమానులందరికీ ఆహ్వానం
కృష్ణాజిల్లా రచయితల సంఘం
దివిసీమ సాహితీ సమితి

కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త దాడి

మహబూబ్‌నగర్, మే 24 :కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త సుంకరి బాలరాజు ఆయన సోదరుడు సుంకరి లింగం కాంగ్రెస్ కార్యకర్తలపై కత్తితో దాడిచేసిన ఘటన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శుక్రవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వివాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ విషయంపై మాటువేసుకొని ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు సుంకరి బాలరాజు, సుంకరి లింగం, శనివారం అచ్చంపేట పట్టణంలో సాయిరాం థియేటర్ ముందు ప్రధాన రోడ్డుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన లాలు యాదవ్, ఆంజనేయులు యాదవ్ నిల్చొని ఉన్న సందర్భంలో వెనకాల నుండి కత్తితో దాడి చేయడం జరిగింది.

ఈ దాడిలో లాలు యాదవ్ తలపై బలమైన గాయమైంది. వీపుపై గాయాలయ్యాయని బాధితులు తెలిపారు. అదేవిధంగా కాలుకు బలంగా గాయమైందని తెలిపారు. వీరిని వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయంపై పోలీసులకు వివరణ కోరగా దర్యాప్తు చేసి విచారణ చేస్తామని వివరించారు.

ఏపీలో మరోసారి అధికారంలోకి వైసీపీ : మంత్రి బొత్స ధీమా

అమరావతి, మే 24 : ఆంధ్ర ప్రదేశ్‌లో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తుందని మంత్రి బొత్స సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల ముంగిట వద్దకు వెళ్లి సంక్షేమ పాలన అందించం వల్లే 2 శాతం ఓటింగ్ పెరిగిందని, ఇది వైసీపీకి అనుకూలమని అన్నారు. జూన్ 9వ తేదీన ముఖ్యమంత్రిగా రెండోసారి వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని వెల్లడించారు.

వాలంటీర్ వ్యవస్థ తో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని, ఇతర రాష్ట్రాలు సైతం వాలంటర్ వ్యవస్థను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అవినీతి, మధ్యవర్తిత్వం లేకుండా అందించామని అన్నారు. జగన్ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు ప్రయత్నిస్తే చంద్రబాబు అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.

కూటమి నేతలు ఎక్కువగా పోటీ చేసిన నాలుగు జిల్లాల్లోనే ఎస్పీ స్థాయి అధికారులను బదిలీ చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖలో కొంతమంది మీద దాడి జరిగితే దానికి రాజకీయ రంగు దిద్దారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రశాంతవాతావరణం నెలకొనేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. వైఎస్ జగన్ విదేశాలకు చెప్పేసి వెళ్లారని, చంద్రబాబు, ఆయన కుమారుడు చెప్పకుండానే విదేశాలకు వెళ్లిపోయారని దుయ్యబట్టారు.

హైదరాబాద్‌ను యూటీగా మార్చేందుకు కుట్రలు : హరీశ్‌రావు



హైదరాబాద్, మే 24 : హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. యూటీ చేస్తే మన హైదరాబాద్ మనకు దక్కదని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లేని తెలంగాణ.. తల లేని మొండెంలాంటిదని అభిప్రాయపడ్డారు. మధిర నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో.. ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ అందర్నీ మోసం చేసిందని.. ఆరు నెలల్లోనే నిజస్వరూపం బయటపడిందని హరీశ్‌రావు అన్నారు. ఆరు నెలలు అయినా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగ భృతి విషయంలో చేతులెత్తేశారని అన్నారు. నిరుద్యోగ భృతి గురించి అడిగితే మేం హామీనే ఇవ్వలేదని కాంగ్రెస్ అంటుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీళ్లు, కరెంట్ మాయమయ్యాయని.. కేసీఆర్ కిట్లు బంద్ అయ్యాయని హరీశ్‌రావు అన్నారు. ఇంకెన్ని రోజులు కేసీఆర్‌ను తిట్టుకుంటూ కాంగ్రెస్ నేతలు బతుకుతారని మండిపడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓడిస్తేనే కాంగ్రెస్‌కు కనువిప్పు కలుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే.. కాంగ్రెస్ అబద్ధాలను ఆమోదించడమే అని స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లాలోని 7 మండలా లను ఏపీకి బీజేపీ అప్పగించిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను యూటీ చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయని వ్యాఖ్యానించారు.

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

హన్మకొండ, మే 24: (నేటినిజం ప్రతినిధి) రైతులకు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు, విత్తన వ్యాపారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులను ఆదేశించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకు ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుందని అన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలను నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా చర్యలు ఉంటాయనారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. తెల్ల గుడ్డ సంచుల్లో ప్యాకింగ్ చేయబడిన విత్తనాలు, లైసెన్సు పొందిన ఒరిజినల్ విత్తన ప్యాకెట్లను అనుకరించడం, ప్యాకింగ్ లేకుండా అమ్మే విత్తనాలు, అనుమతులు లేని మోసపూరిత వ్యక్తులు రాత్రికి రాత్రే విత్తనాలను చేరవేస్తూ విక్రయించడం, విడిగా ప్యాకింగ్ లేకుండా విత్తనాలను విక్రయించే వారి పట్ల రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ముఖ్యంగా పంటల సీజన్ కావడంతో పత్తి, మిరప లోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రైతులకు ప్రతి విషయంలో, విత్తన సరఫరా నుండి పండిన పంట సేకరించడం వరకు రైతుల శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ. భారీ, వ్యవసాయ శాఖ జెడి రవీందర్ సింగ్, వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులతో పాటు విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థినీ మృతి.. విద్యార్థుల ఆందోళన

ఖమ్మం, మే 24 :భద్రాచలం పట్టణంలో పారామెడికల్ కళాశాల విద్యార్థిని కారుణ్య చికిత్సపొందుతూ మృతి చెందింది. దీంతో భద్రాచలంలోని పారామెడికల్ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. కళాశాల చైర్మన్ పై విద్యార్థి సంఘాలు ప్రతినిధులు దాడికి పాల్పడ్డారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యాసంఘాలు ఆందోళన చేపట్టాయి.

గురువారం ఉదయం కళాశాల ప్రాంగణంలో గాయాలతో పడి అపస్మారకస్థితిలో నర్సింగ్ విద్యార్థిని కారుణ్యను విద్యార్థులు గుర్తించారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వాస్పత్రికి కారుణ్యను కళాశాల యాజమాన్యం తరలించింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం కారుణ్య ఆమె మరణించింది.

విద్యార్థిని మృతితో పారామెడికల్ కళాశాల వద్ద బంధువులు ఆందోళన చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాస్పత్రి నుంచి విద్యార్థులతో కలిసి ర్యాలీగా కళాశాల వద్దకు వచ్చారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలని బంధువుల డిమాండ్ చేస్తున్నారు. కళాశాలకు వచ్చిన చైర్మన్‌పై విద్యార్థులు, బంధువులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ ఘటనలో న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కారుణ్య మరణానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేకు చేదు అనుభవం..

కారుణ్య మృతి నేపథ్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాలేజీకి వచ్చి యాజమాన్యంతో మాట్లాడారు. దీంతో కారుణ్య బంధువులు, విద్యార్థి సంఘాలు ఆయనను నిలదీశాయి. నిందితుల తరపున ఇక్కడకు వచ్చారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కారుణ్య బంధువులకు నచ్చచెప్పేందుకు ఎమ్మెల్యే ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతో ఆయన వెనుదిరిగారు.

నర్సింగ్ విద్యార్థిని కారుణ్య గురువారం ఉదయం అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కాలేజీ ప్రాంగణంలో ఆమె గాయాలతో పడి ఉన్నారు. దీంతో యాజమాన్యం ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. కారుణ్య చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం మృతి చెందింది. దీంతో ఈరోజు ఆమె బంధువులు, విద్యార్థులు ర్యాలీగా వచ్చి కళాశాల వద్ద నిరసన తెలిపారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్..

హన్మకొండ, మే 24: (నేటినిజం ప్రతినిధి)ఈ నెల 27వ తారీఖున నల్లగొండ, వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో (వరంగల్, హనుమకొండ, జనగామ)144 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలియజేసారు.వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 27 తేది ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు,ర్యాలీలు నిషేధం ఉంటుందని. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూడరాదని పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు.కావున కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌లో సభ్యునిగా శ్రీ రమేష్ బాబు

న్యూఢిల్లీ, మే 24 :శ్రీ రమేష్ బాబు వి. మే 21, 2024న సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యునిగా మరియు గోప్యత ప్రమాణ స్వీకారం చేశారు.

లకేంద్ర విద్యుత్ మరియు నూతన ద పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్. సింగ్.

శ్రీ రమేష్ బాబు వి. ధర్మల్ ఇంజినీరింగ్‌లో ఓ. టెక్ డిగ్రీ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో ః. టెక్ డిగ్రీని కలిగి ఉన్నారు.

అతను మే 2020 నుండి తన పదవీ విరమణ వరకు NTPC డైరెక్టర్ (ఆపరేషన్స్), NTPCపదవిని నిర్వహించారు,

దీనికి ముందు అతను NTPC లో వివిధ హోదాలలో పనిచేశాడు.

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (CERC) అనేది ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్స్ యాక్ట్, 1998లోని నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వంచే స్థాపించబడింది. CERC అనేది ERC చట్టం, 1998ని రద్దు చేసిన విద్యుత్ చట్టం, 2003 ప్రయోజనాల కోసం కేంద్ర కమిషన్. కమిషన్‌లో ఒక చైర్‌పర్సన్ మరియు మరో ముగ్గురు సభ్యులు ఉంటారు. అదనంగా, ఛైర్‌పర్సన్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ కమిషన్ యొక్క ఎక్స్-అఫీషియో సభ్యుడు.

విద్యుత్ చట్టం, 2003 ప్రకారం CERC యొక్క ప్రధాన విధులు, ఇతర వాటితోపాటు, కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని లేదా నియంత్రణలో ఉన్న ఉత్పాదక సంస్థల సుంకాలను నియంత్రించడం, విద్యుత్ ఉత్పత్తి మరియు అమ్మకం కోసం మిశ్రమ పథకాన్ని కలిగి ఉన్న ఇతర ఉత్పత్తి కంపెనీల సుంకాలను నియంత్రించడం. ఒక రాష్ట్రం కంటే, అంతర్-రాష్ట్ర విద్యుత్ ప్రసారాన్ని నియంత్రించడానికి మరియు అంతర్-రాష్ట్ర విద్యుత్ ప్రసారానికి సుంకాన్ని నిర్ణయించడానికి. చట్టం ప్రకారం, CERC కొన్ని ఇతర విధులను కూడా నిర్వహించవలసి ఉంటుంది, అంతర్-రాష్ట్ర ప్రసారం మరియు వాణిజ్యం కోసం లైసెన్స్ జారీ చేయడం, వివాదాలను పరిష్కరించడం, జాతీయ విద్యుత్ విధానం మరియు టారిఫ్ పాలసీ రూపకల్పనపై కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం; విద్యుత్ పరిశ్రమ కార్యకలాపాలలో పోటీ, సామర్థ్యం మరియు ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి; మరియు విద్యుత్ పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం.

నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత.. ఇద్దరు నిందితులు అరెస్ట్

జడ్చర్లటౌన్, మే 24 : నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలో చోటు చేసుకున్నది. జడ్చర్ల మండలం గోప్లాపూర్ గ్రామంలో వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 2.21 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ఈ క్రమంలో జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏఎస్పీ రాములు విలేకరులతో మాట్లాడారు.

గోప్లాపూర్‌లో ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి నకిలీ పత్తి విత్తనాలు విక్రయించేందుకు విత్తనాలు నిల్వ చేసినట్లు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. దీంతో వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా దాడి చేసి 2.21 క్వింటాళ్లు నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారని తెలిపారు. విత్తనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. సమావేశంలో జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి, వ్యవసాయాధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినిని కిడ్నాప్ చేసి.. పెళ్లి చేసుకున్న సెంట్రింగ్ కార్మికుడు

హైదరాబాద్, మే 24 :బాలికను కిడ్నాప్ చేసి, వివాహం చేసుకున్న ఓ ప్రబుద్ధుడు కటకటాల పాలయ్యాడు. ఈ మేరకు పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుల్తాన్‌బజార్ ఏపీసీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లాకు చెందిన హరికృష్ణ (30) సెంట్రింగ్ కార్మికుడు. మూడేండ్ల కిందట అతడికి వివాహమైంది. పలు కారణాలతో అతడికి భార్యతో గొడవ జరిగి విడాకుల వరకు వెళ్లింది. విడాకుల కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇదిలా ఉండగా.. అదే ప్రాంతానికి చెందిన ఓ బాలికతో హరికృష్ణకు పరిచయం ఏర్పడింది. ఆ బాలిక బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ నెల 11వ తేదీన ఆ బాలిక తన తోటి స్నేహితులతో కలిసి భోజనం చేసేందుకు ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌కు వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న హరికృష్ణ ఆ బాలికను మాయమాటలతో మభ్య పెట్టి సుల్తాన్‌బజార్ మెట్రో స్టేషన్ వద్ద నుంచి కిడ్నాప్ చేసి, విజయవాడకు తీసుకువెళ్లాడు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు కంగారుపడ్డారు. బాలిక స్నేహితులతో విషయం తెలుసుకొని ఈ నెల 13వ తేదీన తమ కూతురు కనిపించడం లేదంటూ సుల్తాన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తొలుత ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిం చారు. బాలిక బుధవారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి హరికృష్ణ తనను కిడ్నాప్ చేసి, వివాహం చేసుకున్నట్లు వాంగ్మూలమిచ్చింది. దీంతో పోలీసులు గురువారం తెల్లవారుజామున హరికృష్ణను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారణలో అతడు బాలికను కిడ్నాప్ చేసి, విజయవాడకు తీసుకువెళ్లి 16న హనుమాన్ మందిరంలో వివాహం చేసుకోవడంతో పాటు ఓ లాడ్జిలో లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిపాడు. దీంతో హరికృష్ణపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నేరానికి ఉపయోగించిన సెల్‌ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. నిందితుడికి నేరచరిత్ర ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

నేను మైనర్‌ను కాదు, మేజర్‌ని..

ఈ నెల 22న సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాలిక.. తాను మైనర్‌ను కాదని, మేజర్‌ను అని పోలీసులకు తెలిపింది. తన పదో తరగతి సర్టిఫికెట్‌ను చూపించింది. ఆ సర్టిఫికెట్‌లో తప్పుగా పుట్టిన తేదీ పడిందని, పేట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో బాలిక జన్మించిన పత్రాలను తల్లి ఇవ్వడంతో సుల్తాన్‌బజార్ పోలీసులు వివరాలను సేకరించారు. ఆస్పత్రి పత్రాలతో బాలిక మైనర్‌గా నిర్ధారణకు వచ్చారు. ఆ తర్వాత బాలిక వాంగ్మూలాన్ని రికార్డ్ చేసి.. స్టేట్ హోంకు తరలించారు. నిందితుడు హరికృష్ణపై కిడ్నాప్, పోక్సో చట్టాల కింద పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. నేరం రుజువైతే 20 ఏండ్ల శిక్షపడే అవకాశం ఉన్నదని ఏసీపీ స్పష్టం చేశారు.

భారత నౌకాదళ నౌకలు ఢిల్లీ, శక్తి మరియు కిల్తాన్ దక్షిణ చైనా సముద్రానికి తూర్పు నౌకాదళం

న్యూఢిల్లీ, మే 24 :భారత నావికాదళానికి చెందిన తూర్పు నౌకాదళాన్ని దక్షిణ చైనా సముద్రానికి ఆపరేషనల్ విస్తరణలో భాగంగా భారత నౌకాదళ నౌకలు ఢిల్లీ, శక్తి మరియు కిల్తాన్ ఫిలిప్పీన్స్‌లోని మనీలాను సందర్శించాయి. ఈ పర్యటన ఫిలిప్పీన్స్‌తో భారతదేశానికి ఉన్న బలమైన సంబంధాలను మరియు భాగస్వామ్యాన్ని మరింత లోతుగా చేయడానికి దాని నిబద్ధతను ప్రదర్శించింది.

పోర్ట్ కాల్‌లో భారత నౌకాదళం మరియు ఫిలిప్పీన్స్ నేవీ సిబ్బంది మధ్య సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్చేంజ్ (ఎంఓఇఇ), స్పోర్ట్స్ ఫిక్చర్‌లు, క్రాస్ డెక్ విజిట్‌లు, సాంస్కృతిక మార్పిడి మరియు సహకార కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.

రాజేష్ ధంఖర్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్ మరియు ఓడల కమాండింగ్ ఆఫీసర్లు ఖీ ంటఎ రెనాటో డేవిడ్, కమాండర్ ఫిలిప్పైన్ ఫ్లీట్ , మరియు రోలాండో లిజోర్ పుంజలాన్ ఏతీ, ఆపరేషన్స్ కోసం డిప్యూటీ కమాండెంట్, ఫిలిప్పీన్ కోస్ట్ గార్డ్‌లతో పరస్పరం సంభాషించారు. ఈూఅఇఈ ఫ్లాగ్ ఆఫీసర్ ఇన్ కమాండ్ , వైస్ అడ్మ్ టోరిబియో దులినాయన్ అడాసి ఏమ్, సహకారం కోసం మార్గాలు, పరస్పర ఆసక్తి ఉన్న అంశాలు మరియు ప్రాంతం మరియు వెలుపల ఉన్న ప్రస్తుత భద్రతా పరిస్థితులపై విస్తృత చర్చలు కూడా నిర్వహించింది. ఈ పర్యటన భారతదేశం మరియు ఫిలిప్పీన్స్ నౌకాదళాల మధ్య నౌకాదళ సహకారాన్ని మరియు పరస్పర చర్యను పెంపొందించడంపై చర్చలకు అవకాశం కల్పించింది.

భారతదేశం మరియు ఫిలిప్పీన్స్ మధ్య బలమైన దౌత్య మరియు రక్షణ సంబంధాలకు పోర్ట్ కాల్ నిదర్శనం. ఇది తన 'యాక్ట్ ఈస్ట్' మరియు సాగర్ విధానాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో శాంతి మరియు స్థిరత్వం కోసం భారతదేశం యొక్క నిబద్ధతకు నిదర్శనం.



ఘనంగా ముగిసిన శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

– జబర్దస్త్ టీంతో దద్దరిల్లిన ప్రాంగణం
– హాజరైన పలువురు ప్రముఖులు
– జబర్దస్త్ టీమ్ ను సన్మానించిన ఏఎస్ఆర్ అధినేత

ఖమ్మం, మే 24 :(నేటినిజం ప్రతినిధి): శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు జరిగిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్పా డెవలపర్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జబర్దస్త్ టీంను ప్రత్యేకంగా ఆహ్వానించారు. వారిని మేళ తాళాలతో, వేదమంత్రాలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం, పూజలు చేయించి పలువురిని సన్మానించి సత్కరించారు. ఈ జబర్దస్త్ టీం చేసే కామెడిని చూడడానికి అభిమానులు, ప్రేక్షకులు తండోప తండాలుగా యర్రవరం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కేరింతలతో, ఆనందంతో ప్రాంగణమంతా మారుమోగి దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ఏఎస్ఆర్ అధినేత మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, జబర్దస్త్ టీంతో కామెడీ ప్రోగ్రామ్స్ ఉంటాయని అన్నారు. యర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి ఆశీస్సులతో యర్రవరం గ్రామంలో శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి రెసిడెన్సి నెలకొల్పామని స్వామివారి ఆశీస్సులతో యర్రవరం గ్రామంలో కాక తొగర్రాయి గ్రామంలో నెలకొల్పామని స్వామివారి ఆశీస్సులతో వ్యాపార అభివృద్ధి ఘనంగా పెరిగిందని వచ్చే ఆర్థిక సంవత్సరం కల్లా యర్రవరం గ్రామంలో నివాసాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జబర్దస్త్ టీం మాట్లాడుతూ...ఏఎస్ఆర్ వృక్షంన్పా డెవలపర్స్ ఆవుల సైదేశ్వరరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వెంచర్లు డెవలప్ చేస్తున్నారని కస్టమర్ల ఆధార అభిమానాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు భాస్కర్, జబర్దస్త్ టీం కమెడియన్స్, ఖమ్మం నగర కార్పొరేటర్ దొడ్డ నగేష్, బ్రహ్మం, సంపేట రవి, హరినాథ్ బాబు, వరప్రసాద్, రామబ్రహ్మం, టి.శ్రీనివాస్, డి.ఉపేందర్, అంజి, రాంబాబు, దోకుపర్తి నాగేంద్ర ప్రసాద్, సాగర్ రెడ్డి, వంశీ, సైదులు, రమేష్, రామిశెట్టి హరీష్, నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

–సీపీ తరుణ్ జోషీ

హైదరాబాద్, మే 24 :నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని రాచకొండ సీపీ తరుణ్ జోషీ అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు ? 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఇందులో భాగంగా సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని న్యాయ నిపుణులతో నిర్వహించారు. మాజీ వీవీ రాములు నూతన చట్టాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన ఎంపీపీగా ఎర్ర సబిత బాధ్యతల స్వీకరణ

మహబూబాబాద్, మే 24 :(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా ఎర్ర సబిత నూతన బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు సమక్షంలో జరిగిన మండల అధ్యక్షురాలి ఎన్నిక ప్రత్యేక సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు నూతన ఎంపీపీగా ఎర్ర సబితను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ ఎర్ర సబిత మాట్లాడుతూ తనను మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపి, నాకు అప్పచెప్పినటువంటి ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొమ్మరబోయిన కల్పన, బానోత్ రవీందర్, ఈరెంటి అనురాధ, మెట్టు సౌజన్య, భానోత్ విజయ, ఎంపీడీవో వేణుమాధవ్, ఎమ్మార్వో మహేందర్, ఎంపిఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ

హైదరాబాద్, మే 24 :చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు పనులను వేగవంతం చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువుల సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 7.73 కోట్లతో అంచనా వ్యయంతో చేపడుతున్న మురుగు నీరు మళ్లింపు నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశాలి నగర్ నుంచి ఈర్ల చెరువు అలుగు వరకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. చుట్టు ప్రక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీటి కాల్వపై స్లాబ్‌లు వేయాలని సూచించారు. చెరువు సుందరీకరణ పనులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్ వంటి పనులను చేపడుతామన్నారు. చెరువులు కబ్జాలకు గురికాకుండా సంరక్షిస్తామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, బాబు మోహన్, మల్లేష్, మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

హరీశ్ రావు రాకతో కదిలిన యంత్రాంగం.. ధాన్యం లిఫ్ట్ పనులు షురూ

జయశంకర్ భూపాలపల్లి, మే 24 :: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రాకతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. ధాన్యం కొనుగోలు చేయకుంటే రానున్న అసెంబ్లీ సమావేశాలను స్తంభింప జేస్తామని హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కమలపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం లిఫ్ట్ పనులు మొదలు పెట్టారు. మూడు లారీల్లో వడ్లు తరలించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా, గురువారం కమలాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హరీశ్ రావు సందర్శించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

15 రోజులుగా సుమారు 20లారీలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉందని, పొద్దంతా ఎండబోస్తున్నామని, రాత్రి వచ్చే వానకు తడుస్తుందని, తేమ శాతం 16, 17 ఉండాలని అధికారులు చెబుతున్నారని, రోజూ వర్షాలు పడి తడుస్తుంటే తేమ శాతం ఎలా ఉంటుందని హరీశ్‌రావుతో రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. నాయకులు, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, వర్షాలకు పక్కనే ఉన్న చెరువులోకి కొట్టుకుపోయేలా ఉన్నాయని, కనీసం కటింగ్‌తో తీసుకోమని కోరినా వినేవారు లేరని అన్నారు.

వెంటనే హరీశ్‌రావు జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. 'ప్రతి గింజా కొంటాం.. అని ప్రకటనలు ఇస్తున్నారు.. తడిసిన ధాన్యం కొంటామని అంటున్నారు.. కమలాపూర్‌లో పరిస్థితి ఏంటి.. 20 రోజులుగా వర్షాలకు ధాన్యం తడుస్తున్నా ఎందుకు కొనుగోలు చేయడం లేదు' అని ప్రశ్నించారు. మూడు రోజుల్లో ధాన్యం మొత్తం లిఫ్ట్ చేయాలని సూచించారు. అలాగే రైతుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పుతామని పేర్కొన్నారు. మొత్తంగా హరీశ్ రావు రాకతో అధికారులు ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో రైతుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది.

బంగాళఖాతంలో 'రెమాల్' తుఫాన్ - 25న తీరం దాటే అవకాశం

హైదరాబాద్, మే 24 :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ప్రస్తుతం మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. తుపానుగా మారితే దీనిని 'రెమాల్' అని పిలవనున్నారు.

కాగా, ఈ నెల 25వ తేదీ రాత్రికి తీవ్ర తుపానుగా బలపడి పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఈ నెల 25, 26 తేదీల్లో ఉత్తర ఒడిశా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 26, 27 తేదీల్లో పశ్చిమ బెంగాల్ లోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఈ నెల 28 వరకు బెంగాల్ లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

అదే సమయంలో, ఏపీపై ఈ తుపాను ప్రభావం ఏమాత్రం ఉండదని, రాష్ట్రంలో ఎండలు మండిపోతాయని ఐఎండీ స్పష్టం చేసింది. ఏపీలో వేడి గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. రాష్ట్రం లోని చాలా ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది.

జూన్7లోపు యూనిఫాం ప్రక్రియ పూర్తి

హైదరాబాద్, మే 24 :జూన్ 7వ తేదీలోగా విద్యార్థుల స్కూల్ యూనిఫాం అందించేందుకు ప్రక్రియ పూర్తి కావాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఏకరూప దుస్తులను నిర్ణీత సమయంలోగా అందించడానికి స్వయం సహాయక బృందాలకు పని అప్పగించామన్నారు. హైదరాబాద్ జిల్లాలో 768 పాఠశాలల్లోని 1,34,476 మంది విద్యార్థులకు యూనిఫాం అందించాల్సి ఉందని తెలిపారు. దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాం అందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి కె.రోహిణి, జీహెచ్ఎంసీ యూసీడీ అడిషనల్ కమిషనర్ సి.చంద్రకాంత్, జాయింట్ కమిషనర్ ఎస్.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 9వ తేదీన నిర్వహించనున్న గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో 77 సెంటర్లు ఏర్పాటు చేశామని, 40,569 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్ష ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని చెప్పారు. పరీక్ష పకడ్బందీగా నిర్వహించడానికి 11 మంది రూట్ ఆఫీసర్లు, 5 మంది రీజినల్ కోఆర్డినేటర్లు, 77 మంది ఇతర అధికారులు, 16 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నియమించినట్లు తెలిపారు. దివ్యాంగులు, అంధ విద్యార్థుల కోసం స్క్రైబ్స్‌ను, గుర్తింపు కార్డును చూసి అనుమతించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, డీఆర్ఓ వెంకటాచారి, జాయింట్ కస్టడియన్స్ కె.వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

నకిలీవిత్తనాలు అమ్మితేపీడియాక్ట్ నమోదుచేస్తాం: జిల్లాకలెక్టర్

ఖమ్మం, మే 24 :(నేటినిజం ప్రతినిధి): నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, వ్యవసాయశాఖ అధికారులు, విత్తన డీలర్లు, విత్తన సరఫరా ఏజెన్సీలు, విత్తన డిస్ట్రిబ్యూటర్ లతో కలెక్టర్ అవగాహన, సమాయత్తపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కృత్రిమంగా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు, ఎరువులు నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు తప్పకుండా ఇవ్వాలని, రశీదులో రైతు పేరు, ఏ విత్తన కంపెనీ తదితర అన్ని వివరాలు వ్రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని అన్నారు. విత్తనాల స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయశాఖ అధికారులకు పంపాలని, రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం విత్తనాలు, పురుగు మందులు ఏవైనా నిల్వలు ఉంటే, వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే బాధ్యత రైతులకు అట్టి విశ్వాసం కల్గించే వ్యవసాయ అధికారులదేనని ఆయన తెలిపారు. జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేదని, 5.25లక్షల ప్యాకెట్లు అవసరం ఉండగా, 5.60లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక బ్రాండ్ మంచిదని రైతుల్లో ప్రచారం చేయకూడదని, రైతులకు మంచి సలహాలు ఇవ్వాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్గించాలని అన్నారు. లైసెన్స్ సస్పెండ్ అయిన వారు, వేరే వారి పేరుపై లైసెన్స్ తీసుకొని షాపులు నడిపితే చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విత్తనాల అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు. కాటన్ బిజీ3కి వెళ్ళొద్దని, ఇట్టి రకాన్ని దేశంలో నిషేధించారని, రైతులు మోసపోకుండా చూడాలన్నారు. నెలరోజులు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ...నకిలీ విత్తనాల విషయంలో జిల్లాలో గత 10సంవత్సరాల్లో 50 కేసులు నమోదైనట్లు తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం అందించాలని అన్నారు. విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలతో రైతులకు ఆర్థికంగా, శ్రమ పరంగా ఎంతో ప్రభావం చూపుతుందని, ఇది వారి కుటుంబంలో ఎన్నో సమస్యలు తెస్తుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీయాక్ట్ నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, సీడ్స్ కార్పొరేషన్ ఆర్ఎం ఎన్.భిక్షం, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లు, ఏజెన్సీలు, తదితరులున్నారు.

విమర్శలకూ ఓ హద్దు ఉండాలి.. బీజేపీ నేతలకు నవీన్ పట్నాయక్ స్ట్రాంగ్ కౌంటర్..!

న్యూఢిల్లీ, మే 24 :అనారోగ్యం, వృద్ధాప్యంతో ఉన్నందున తనకు విశ్రాంతి ఇవ్వాలంటూ బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఒడిశా సీఎం, బిజూ జనతాదళ్ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ కౌంటర్ ఇచ్చారు. తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని, ప్రస్తుత లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నానని కూడా శుక్రవారం పేర్కొన్నారు. ఆరోగ్యం, వృద్ధాప్యం వల్ల ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో నవీన్ పట్నాయక్‌కు విశ్రాంతి ఇవ్వాలంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇతర నేతలు చేస్తున్న అబద్ధాల ప్రచారానికి ఓ హద్దు ఉండాలన్నారు. తాను ఆరోగ్యంతో నెలల తరబడి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. తాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వీడియో సందేశాలు విడుదల చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు తమ సొంత ఇంటెలిజెన్స్ వాడాలని హితవు చెప్పారు.

ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, బిజూ జనతాదళ్ నేత వీకే పాండ్యన్ కూడా మాట్లాడుతూ ప్రజాదరణ గల ఒక సీఎంను కించ పర్చడాన్ని రాష్ట్ర ప్రజలు హర్షించరని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలు దురదృష్టకరం అని చెప్పారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ సీట్లు బీజేడీ గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం నవీన్ పట్నాయక్‌ను దూషించడం వల్ల తమ పార్టీ ఓట్ల శాతం పెరగడానికే ఉపకరిస్తుందన్నారు.

నేను జైలు నుంచి పోటీ చేస్తే ఢిల్లీలో 70 సీట్లు మావే : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, మే 24 : రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకూ తాను జైల్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలనూ గెలుచుకుంటుందని ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు వివరాలు వెల్లడించారు.

తమ ఎమ్మెల్యేలందరినీ జైల్లో నిర్బంధించి ఎన్నికలు జరపండని కేజ్రీవాల్ కేంద్రానికి సవాల్ విసిరారు. ప్రజలు అమాయకులని కాషాయ పాలకులు భావిస్తున్నారని అన్నారు.

బీజేపీకి ఢిల్లీ ప్రజలే దీటుగా బదులిస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి జైలుపాలైనా సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించగా తాను రాజీనామా చేస్తే తదుపరి బెంగాల్‌లో మమతా బెనర్జీ, కేరళలో పినరాయి విజయన్, తమిళనాడులో ఎంకే స్టాలిన్ ఇలా విపక్ష సీఎంలను మోదీ సర్కార్ టార్గెట్ చేస్తుందని బదులిచ్చారు.

విపక్ష నేతలను అరెస్ట్ చేసి ఆయా ప్రభుత్వాలను కూల్చాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. తనకు పదవీ కాంక్ష లేదని, అయితే తాను రాజీనామా చేస్తే అది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మురికివాడల్లో పనిచేసేందుకు తాను ఆదాయ పన్ను శాఖ కమిషనర్ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. అయితే ఇదంతా తమ పోరాటంలో భాగమని, ఈసారి తాను సీఎం పదవి నుంచి వైదొలగబోనని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

మాచర్లకు వెళ్లొద్దని వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లికి ఏపీ హైకోర్టు ఉత్తర్వులు

అమరావతి, మే 24 : ఈవీఎం ధ్వంసం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి ఏపీ హైకోర్టు పలు ఆదేశాలను కూడిన ఉత్తర్వులను శుక్రవారం విడుదల చేసింది. ఈనెల 13న జరిగిన ఎన్నికల పోలింగ్ రోజున నియోజకవర్గంలోని పాల్వాయిగేట్‌లో ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేశారు. ఈ దృశ్యాలు వెబ్‌కాస్టింగ్‌లో నమోదు కావడంతో కేంద్ర ఎన్నికల సంఘం పిన్నెల్లిని అరెస్టు చేయాలని ఆదేశించడంతో ఆయన రెండురోజులు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు.

గురువారం అనుహ్యంగా ఏపీ హైకోర్టును ఆశ్రయించి జూన్ 6వ తేదీవరకు ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. జూన్ 4వ తేదీన జరిగే కౌంటింగ్‌కు ఏజెంట్ల నియామకానికి అభ్యర్థి తప్పనిసరిగా ఉండాలన్న ఎన్నికల నిబంధనలను అనుసరించి హైకోర్టు పిన్నెల్లిపై పలు ఆంక్షలు విధించింది . జూన్ 4వ తేదీన కౌంటింగ్ రోజు సొంత నియోజకవర్గమైన మాచర్లకు వెళ్లవద్దని, నరసరావుపేట లో జరిగే కౌంటింగ్‌కు వెళ్లవచ్చని సూచించింది. అంతేకాకుండా బాధితులను బెదిరించవద్దని, ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని ఆదేశించింది.

ఎమ్మెల్యే గంగుల చేతుల మీదుగా వీ4 హోటల్ ప్రారంభం

కరీంనగర్, మే 24 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణం తిరుమల నగర్ లో నూతనంగా నిర్మించిన హోటల్ వీ4 ను శుక్రవారం కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు హోటల్ నిర్వహకులు పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, తోట రాములు, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, కాసర్ల ఆనంద్, కచ్చు రవి, నాయకులు నక్క కృష్ణ, ఉప్పు సురేష్, హోటల్ నిర్వాహకులు సర్దార్ ఇంద్రజిత్ సింగ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రజిత్ సింగ్ మాట్లాడుతూ మా హోటల్లో అన్ని ఆధునిక వసతులతో కూడిన ఏసీ, నాన్ ఏసీ సూట్ రూములు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని, ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

రాజన్న ఆలయ గోశాలలో ఆలయ ఇంచార్జ్ ఈఓ రామకృష్ణ తనిఖీ

రాజన్న సిరిసిల్ల, మే 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ కట్ట గోశాలలో ఇంచార్జ్ ఈఓ రామకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. విధులలో నిర్లక్ష్యం ఉండరాదని ఉద్యోగులకు సూచించారు.

వారి వెంట ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రతాప నవీన్ కుమార్, గోశాల పర్యవేక్షకులు గుండు నరసింహమూర్తి, సీసీ ఎర్ల శివ సాయి ఉన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేతలు షురూ

-అదనపు అంతస్తులు నిర్మిస్తే కూల్చి వేస్తాం
-ఎప్పటికైనా అవి అక్రమ నిర్మాణాలే
-నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మే 24 : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేటలో 250 గజాల స్థలాల్లో అక్రమంగా వెలిసిన నిర్మాణాల

కూల్చివేతలను హెచ్ఎండీఏ, టౌన్ప్లానింగ్ అధికారులు గురువారం చేపట్టారు.

ఈ నెల 18న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన '250 గజాల్లో 9 అంతస్తులు' కథనానికి హెచ్ఎండీఏ అధికారులు స్పందించారు. ఈ మేరకు గురువారం స్థానిక మున్సిపల్ టౌన్ప్లానింగ్ అధికారులతో కలిసి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రవీణ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీచేసినా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని, ఇటీవల నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి తాము కూల్చివేతలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ నుంచి పొందిన అనుమతులను అతిక్రమించి ఒక్కోట జీ ప్లస్ 7, 8, 9 అంతస్తుల నిర్మాణాలను కేవలం 250 గజాల స్థలంలోనే నిర్మించారని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టామని, త్వరలోనే అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోకాపేటలోని 250 గజాల స్థలాల్లో (గోల్డెన్మైల్ కాలనీ) దాదాపు 30కి పైగానే అక్రమ నిర్మాణాలను గుర్తించామన్నారు. మొదటి రోజు ఒక భవనంలోని అదనపు అంతస్తులను కూల్చివేయడం జరిగిందన్నారు. మిగతా అక్రమ నిర్మాణాలను రోజువారీగా కూల్చివేసే ప్రక్రియను చేపట్టామన్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో ఎంతటివారినైనా ఊపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ప్లానింగ్ అధికారిణి హారిక, హెచ్ఎండీఏ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల, మే 24 :(నేటి నిజం ప్రతినిధి): వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం హరిపురాల గ్రామంలో పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏను గుల రాకేష్ రెడ్డికి మద్దతుగా మాట్లా డుతున్న వేములవాడ నియో జకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు గారు... పట్టభద్రులు తమ ఓటును మొదటి ప్రాధాన్యతగా రాకేష్ రెడ్డి గారికి వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఎమ్మెల్సీ బై ఎలక్షన్.. ఈ నాలుగు మండలాల పరిధిలో 144 సెక్షన్ అమలు

మెదక్, మే 24 :పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లాలోని నాలుగు మండలాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిద్దిపేట కమిషనర్ డా.బి.అనురాధ తెలిపారు.

చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దుల్మిట్ట పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రేపు (25-05-2024) సాయంత్రం 4 గంటల నుంచి ఈ నెల 28వ తేదీ ఉదయం 8 గంటల వరకు 144 సీఆర్పీసీ, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు కమిషనర్ తెలిపారు.

నాలుగు మండలాల పరిధిలోని చేర్యాల పట్టణంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు, కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకటి, మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం, దూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం ఉన్నాయి.

వాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి జియో ట్యాగింగ్ చేశారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూం నెం.8712667100, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూం 8712667306, ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న ఘటన జరిగినా డయల్ 100కు ఫోన్ చేస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు.

ప్రభుత్వం అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా...?

-ఇదేనా కాంగ్రెస్ నాయకులు చెబుతున్న ప్రజా పాలన
- ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి ఎమ్మెల్యేలు

హైదరాబాద్ మే 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆధారాలతో రాష్ట్ర సర్కార్ అవినీతి, అక్రమానులను బయటపెడితే...అరస్ట్ చేయడాన్ని బీజేపీ శాసనస సబ్యులు- పాలయ శంకర్ , ఆదిలాబాద్, ఎమ్మెల్యే,- రామారావుపాటిల్ , ముధోల్ ఎమ్మెల్యే,- పాల్వయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే,-ధన్ పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, తీవ్రంగా ఖండించారు. నమాధానం చెప్పాల్సిన సంబంధింత శాఖ మంత్రి ముఖం చాటేశారు. అధికారులతో సమాధానం చెప్పించి దాటవేసే ప్రయత్నం చేశారు. ఇదేనా కాంగ్రెస్ నాయకులు చెబుతున్న ప్రజా పాలన అని ప్రశ్నిం చారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కార్యకర్తలతో కేసులు పెట్టించడం అరాచకమన్నారు. మా శాసనసభాపక్ష నేత ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు వాస్తవం కాదంటే...మీరు సమాధానం చెప్పండని నిలదీశారు .కేసులకు, చట్టపరమైన చర్యలు బీజేపీ నాయకులు ఎప్పుడు భయపడరు,ప్రజా సమస్యల కోసమైనా, అక్రమాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని, ఎండగట్టడం కోసం..ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం, ఎన్ని జైళ్లకైనా వెళ్తాం. ప్రజాగొంతుకుగా, ప్రతిపక్షనేతగా సర్కార్ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న బీజేపీ శాసనసభాపక్షనేత మహేశ్వర్ రెడ్డిపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలనంటే, అవినీతి, అక్రమాలు, దోచుకోవడం, దాచుకోవడమేనా..దానిని ప్రశ్నిస్తే కేసులు, బెదిరింపులేనా....ఎన్ని కేసులైనా, ఎన్ని బెదిరింపులైనా బీజేపీ నేతలు భయపడేవారు కాదు. అన్నం పెట్టే అన్నదాతలను, రేషన్ బియ్యంతో కడుపునింపుకునే నిరు పేదలను కూడా ఈ సర్కార్ పెద్దలు వదలకుండా దోపిడి చేయడం దారుణ మన్నారు.

డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ "ట్రాన్స్ఫార్మింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై జాతీయ మేధోమథన సెషన్

న్యూఢిల్లీ, మే 24 :డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఆూ) ఈరోజు న్యూ ఢిల్లీలోని ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ (ఎఐూం)లో "ట్రాన్స్ఫార్మింగ్ సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్స్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై జాతీయ మేధోమథన సెషన్ను నిర్వహించింది.

ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ ద్వారా రోజంతా చర్చలు జరిగాయి మరియు పరిశోధన మరియు ఆవిష్కరణ వంటి క్లిష్టమైన రంగాలపై దృష్టి సారించింది; ఈక్విటీ మరియు చేరిక; సాంకేతిక అభివృద్ధి, అనువాదం, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత; అంతర్జాతీయ సహకారం; మరియు సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ గవర్నెన్స్.

ప్రొఫెసర్ అభయ్ కరాండికర్, సెక్రటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఆూ)డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్టి) సెక్రటరీ ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ తన ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ, సంవత్సరాలుగా ఆర్ అండ్ డిని సులభతరం చేయడానికి సైన్స్ అండ్ టెక్నాలజీ విధానాలను అభివృద్ధి చేయడంలో డిఎస్టి అగ్రగామిగా ఉందని అన్నారు. "మేము అనేక విధాన పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేసాము మరియు సైన్స్ మరియు టెక్నాలజీ సూచికలను రూపొందించడం, ప్రపంచ పద్ధతులకు వ్యతిరేకంగా ఆ సూచికలను బెంచ్మార్క్ చేయడం మరియు మొత్తం శాస్త్రీయ మరియు సాంకేతిక పర్యావరణ వ్యవస్థ గురించి సాక్ష్యం-ఆధారిత విశ్లేషణ చేయడం వంటి రంగాలలో మేము ముందం జలో ఉన్నాము. దేశం. పరిశోధన చేయడం మరియు డీప్ టెక్ స్టార్టప్లను సులభతరం చేయడం కోసం అన్ని లైన్ మంత్రిత్వ శాఖలతో సామరస్యంగా వివిధ రంగాలలో విధాన జోక్యాలను అభివృద్ధి చేయడంలో ముందంజ వేయగలదని ప్రొఫెసర్ కరాండికర్ ఉద్ఘాటించారు. "ప్రస్తుతం, పర్యావరణ వ్యవస్థ వేగంగా రూపాంతరం చెందుతున్నందున, మేము మార్పు లతో సమకాలీకరించగల చురుకైన మరియు అనుకూల విధానాలను రూపొందించాలి" అని ఆయన చెప్పారు."దేశంలో ప్రాథమిక విజ్ఞాన పరిశోధన యొక్క అత్యంత దృఢమైన మరియు బలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి మాకు దీర్ఘకాలిక విధానం అవసరం, ఇది మన దేశం నుండి మరిన్ని ఆవిష్కరణ లు మరియు ఆవిష్కరణలకు దారి తీస్తుంది. వారి వారి ప్రాంతాలలో పని చేస్తున్న మీ రందరూ ఉద్దేశపూర్వకంగా మరియు మేము ముందుకు తీసుకెళ్లగల కొన్ని సిఫార్సులతో ముందుకు రాగలరని నేను ఆశిస్తున్నాను."DST యొక్క సీనియర్ అడ్వైజర్ డాక్టర్ అఖిలేష్ గుప్తా, DST యొక్క పాలసీ రిసెర్చ్ ఇనిషియేటివ్ల యొక్క రూపురేఖలను అందించారు మరియు సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ పాలసీ 2020 సూత్రీకరణ యొక్క మొత్తం కసరత్తును వివరించారు. జాతీయ విజ్ఞాన విధాన అభివృద్ధికి సమగ్రమైన రోడ్మ్యాప్ను అభివృద్ధి చేయడం, ప్రతి ఫోకస్ ప్రాంతంలోని క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడానికి నిర్దిష్ట విధాన సిఫార్సులను గుర్తించ డం., విధాన రూపకర్తలు, పరిశోధకులు మరియు పరిశ్రమ వాటాదారుల మధ్య సహకారం మరియు జ్ఞాన మార్పిడిని పెంపొందించడం మరియు వేదికను ఏర్పాటు చేయడం ఈ సెషన్ల నుండి ఆశించిన ఫలితాలు. కొనసాగుతున్న సంభాషణ మరియు సహకార విధాన అభివృద్ధి ప్రయత్నాల కోసం.

సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారు .. : జగదీష్ రెడ్డి

సూర్యపేట, మే 24 :జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారు? తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళు పరిపాలిం చుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్ఫోన్ లైట్లతో హాస్పిటల్స్లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

ఆహ్వానం

మాతృమూర్తి శ్రీమతి కోడూరు శాంతమ్మ స్మారక
బాల సాహిత్య సమ్మేళనం

2024 మే 29, 30 తేదీల్లో

వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం
తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణం
తిలక్రోడ్, అబిడ్స్, హైదరాబాద్

మొదటి సదస్సు
మధ్యాహ్నం 2 గంటలకు
'బడిలో తెలుగు భాష' చర్చా గోష్ఠి
విశిష్ట అతిథి
డా. దాసరి వెంకట రమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
అధ్యక్షులు
డా. వి.ఆర్. శర్మ ప్రముఖ బాలసాహితీవేత్త
పాల్గొనే ప్రముఖులు
శ్రీ బద్రి కూర్మారావు, శ్రీ కూకట్ల తిరుపతి, శ్రీ సయ్యద్ షఫీ, డా. చిట్యాల దేవేంద్రప్ప, శ్రీ గోపగాని రవీందర్, శ్రీ చక్రవర్తుల శ్రీనివాస్, శ్రీ పుల్లా రామాంజనేయులు, శ్రీమతి త్రిపురారి పద్మ, శ్రీ అక్షరం ప్రభాకర్, డా. శారదా హన్మాండ్లు, శ్రీమతి జి. శ్రీమతి, శ్రీ అరుణ బట్టువార్, డా. తూర్పింటి నరేష్ కుమార్, శ్రీ శీలం భద్రయ్య, శ్రీ కొండూరు పోతన, శ్రీమతి బాలబోయిన రమాదేవి, శ్రీ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ
సమన్వయ కర్త : డా. ఉప్పల పద్మ అధ్యాపకులు,రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి

సాయంత్రం 4 గంటలకు
రెండవ సదస్సు
"పత్రికలు - బాలసాహిత్యం' చర్చా గోష్ఠి
అధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు 'నేటి నిజం' సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ మణికొండ వేదకుమార్ 'బాల చెలిమి' సంపాదకులు
పాల్గొనే బాలల పత్రిక సంపాదకులు, పత్రికా రచయితలు
శ్రీ టి. వేదాంత సూరి (మొలక), శ్రీ పొత్తూరి సుబ్బారావు (సాహితీ కిరణం), శ్రీ యన్.కె. బాబు (నాని), డా. నెమిలేటి కిట్టన్న (బాలల నేస్తం), శ్రీ రాజా (చెకుముకి), శ్రీమతి రత్నమాధవి (గడుగ్గాయి), శ్రీ ప్రభాకర్ (చంపక్), శ్రీ కంతేటి చంద్రప్రతాప్, డా. బి. మనోహరి (మూసి)
సమన్వయకర్త : శ్రీ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి ప్రముఖ బాలసాహితీవేత్త

సాయంత్రం 6 గంటలకు
మూడవ సదస్సు
'కథ చెప్పే కళ'
అధ్యక్షులు
శ్రీ చొక్కాపు వెంకటరమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
విశిష్ట అతిథి
శ్రీమతి కన్నెగంటి అనసూయ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
పాల్గొనే కథకులు
డా. ఎం. హరికిషన్, శ్రీమతి మనోజ, శ్రీమతి సమ్మెట ఉమాదేవి, శ్రీ ఎన్నువెళ్ళి రాజమౌళి, శ్రీమతి దివ్య, శ్రీ టి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ వంగపల్లి పద్మ, శ్రీమతి ఎ. ప్రమీల, శ్రీమతి కృష్ణ చైతన్య
సమన్వయ కర్త :శ్రీమతి రమాదేవి కులకర్ణి ప్రముఖ కవయిత్రి

30వ తేది ఉదయం 10గంటలకు
నాల్గవ సదస్సు
"లలిత కళా పరిచయం"
అధ్యక్షులు : శాంతా రావు బాల వికాసకారులు
విశిష్ట అతిథి : డా. జి. అమృతలత విద్యావేత్త, ప్రముఖ రచయిత్రి
ప్రసంగాంశాలు - వక్తలు
సంగీతం - శ్రీమతి మాదభూషిణి రాజ్యలక్ష్మి సంగీత విద్వాంసురాలు
నృత్యం - కోకా విజయలక్ష్మి ప్రముఖ నర్తకి, నాట్యగురువు
నాటకం - శ్రీ బిచరాజు శ్రీధర్ ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు
చిత్రలేఖన శిల్పకళ - శ్రీ జె. వెంకటేశ్వర్లు (జెవి) ప్రముఖ చిత్రకారులు, జెఎన్టీయూ అధ్యాపకులు
జానపద కళలు - శ్రీ గజవెళ్లి ఈశ్వర్ తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల అధ్యాపకులు
సమన్వయకర్త : శ్రీ కోకిల నాగరాజు అధ్యాపకులు, కళాకారులు

మధ్యాహ్నం 12 గంటలకు
ఐదవ సదస్సు
"బాల సాహిత్యం - ప్రమాణాలు"
అధ్యక్షులు : శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి ప్రముఖ బాలసాహితీవేత్త
విశిష్ట అతిథి: శ్రీమతి మాదభూషి లలితా దేవి కన్వీనర్, మాదభూషి రంగాచార్య స్మారకట్రస్టు
పాల్గొనే బాలసాహితీవేత్తలు
శ్రీ టి.వి. రామకృష్ణ, శ్రీ పుప్పాల కృష్ణమూర్తి, డా. గంగిశెట్టి శివకుమార్, డా. బి.వి.ఎన్. స్వామి, డా. కందేపి రాణి ప్రసాద్, శ్రీ పైడిమర్రి రామకృష్ణ, డా. సిరి, శ్రీ మాచిరాజు కామేశ్వరరావు, డా. సాగర్ల సత్తయ్య, శ్రీ ఆర్.సి. కృష్ణస్వామి, శ్రీ ఉంద్రాళ్ళ రాజేశం, శ్రీ కొత్తపల్లి సురేశ్
సమన్వయకర్త : డా. అమరవాది నీరజ బాల సాహితీవేత్త
భోజన విరామం

ఆరో సదస్సు
మధ్యాహ్నం 2.30 గంటలకు
"బాల సాహిత్యం - గ్రంథాలయాలు"
అధ్యక్షులు : శ్రీ సి.ఎ. ప్రసాద్ బాల సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ శీల అవిలేను స్వచ్ఛంద గ్రంథాలయ నిర్వాహకులు
పాల్గొనే బాల సాహితీవేత్తలు, గ్రంథాలయ నిర్వాహకులు
డా. వాసరవేణి పర్శరాములు, శ్రీ కిలపర్తి దాలినాయుడు, శ్రీ డి. ప్రవీణ్ శర్మ, శ్రీ కూచిమంచి నాగేంద్ర, శ్రీ కందుకూరి భాస్కర్, శ్రీ పోరెడ్డి అశోక్, శ్రీ రాచర్ల రమేష్, శ్రీ మెండు మహేశ్వర్, శ్రీ ఎస్. వెంకటనారాయణ, శ్రీమతి గద్వాల కిరణ్ కుమారి, శ్రీమతి సబ్బని సుమిత్రాదేవి, శ్రీ దుర్గం బైతి
సమన్వయం : డా. కాసర్ల నరేష్ రావు బాల సాహితీవేత్త, రచయిత

సాయంత్రం 4.30 గంటలకు
సమాపనోత్సవం
అధ్యక్షులు
ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు
ముఖ్య అతిథి
శ్రీమతి ఎం. రాధారెడ్డి
డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మండలి (ఎస్.సి.ఈ.ఆర్.టి.)
విశిష్ట అతిథి
శ్రీమతి పాలడుగు సరోజిని దేవి
సంయుక్త సంచాలకులు, మోడల్ స్కూల్స్, తెలంగాణ ప్రభుత్వం
గౌరవ అతిథి
డా. పత్తిపాక మోహన్
దక్షణప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం
ఈ కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం.
డా. జె. చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com